అభ్యుదయ ప్రణాళికలలో
శ్రామికశక్తికి ప్రాధాన్యం:
ఖండేకర్ హెచ్చరిక
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

భారత యువకులు మూడు
భాషలు విధిగా నేర్చుకోవా
లని మెల్కోటే ఉద్బోధ
—6 వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 90 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 2-7-1954 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా

భూమిశిస్తులో వాటా ఇస్తేనే గ్రామపంచాయతీలకు ఆర్థిక సౌష్ఠవం

68 సెకండ్ల సేపు సంపూర్ణ సూర్యగ్రహణం

జోధ్‌పూర్ వద్ద భారతశాస్త్రజ్ఞుల పరిశీలన

ఫలోడీ, (రాజస్థాన్) జూన్ 30. ఏభైఆరు సంవత్సరాల అనంతరం భారత దేశంలో ఈ బుధవారం సాయంకాలం పూర్ణగ్రస్త సూర్యగ్రహణం దృగ్గోచరమైంది. కిందటిసారి ఇటువంటి గ్రహణం 1898-లో సంభవించింది.

ఈ గ్రహణం సరిగా 68 సెకన్ల సేపు సంభవించింది. సాయంత్రం 6 గంటల 32 నిముషాలకు సూర్యబింబం అచ్ఛాదితమవడం ప్రారంభించారు.

భారతదేశానికి సంబంధించి జోధ్‌పూర్ మండలంలోని ఈ ఫలోడీ కేంద్రం ... [illegible]

...సాయంకాల కురుక్షేత్ర సన్నిహిత తీర్థాలలో పుణ్యస్నానాలు ఆచరించారు.

ఇక్కడ 6-20 కి ప్రారంభమైన గ్రహణం ... కనపడింది. ఇంతలో పెద్దగాలి దుమారం లేచింది.

లౌడ్‌స్పీకర్ల ద్వారా భగవద్గీతా పారాయణ వినిపించబడింది. సాధువులు ...

ఆలిండియా రేడియో పరిశీలన

ఈ గ్రహణం పురస్కరించుకుని, విద్యుత్కాంత మండలంలో సంభవించే మార్పులను రికార్డుచేసి, రేడియో ప్రసారరంగాలకు సంబంధించిన పరిశీలనలను ఆలిండియా రేడియోవారు ఢిల్లీ, బొంబాయి, శ్రీనగర్ కేంద్రాలనుండి జరిపారు.

టెలివిజన్ లో

న్యూయార్క్, జూన్ 30: లక్షలాది అమెరికన్ ప్రజలకు, నేడు టెలివిజన్ లో సూర్యగ్రహణం చూపబడింది.

[illegible]

శ్రీనగర్ లో

[illegible]

ఢిల్లీ లో

[illegible]

బొంబాయి

[illegible]

4 లక్షల మంది ...యాత్ర

కాంగ్రెస్ అధిష్ఠానవర్గ ఉపసంఘం అభిప్రాయం

కొత్తపన్నులవల్ల ప్రజాదరణ కోల్పోయే ప్రమాదం

న్యూఢిల్లీ, జూన్ 30: గ్రామ పంచాయతీలు పాపు ర్యంతో విత్తుల ప్రదాయినులై పనిచేయాలంటే భూమిశిస్తులో వాటికికూడా కొంత వాటా ఇవ్వడం అవసరమని, ఇక్కడ సమావేశమైన కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ పంచాయతీ ఉపకమిటీవారు అభిప్రాయపడినట్లు తెలుస్తూంది.

అదేపనిగా కొత్తపన్నులు వేయడంవల్ల, ఈ పంచాయతీలు ప్రజాదరణ కోల్పోగలవని, అందువల్ల ఆయా స్థానిక ప్రజల చిరకాంక్షితాలయిన అభివృద్ధి ప్రాజెక్టుల నిర్వహణకు ధనరూపేణా, వస్తురూపేణా, సేవా రూపేణా ... ద్వారా విరాళాలు సేకరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం మంచిదని ఈ ఉపకమిటీవారు అభిప్రాయపడ్డారు.

...

పంచాయతీలపై ఆధారపడకుండా సహకారసంస్థలు స్వపరిపాలక సంస్థలుగా ఉండాలి. పంచాయతీ సంస్థలకు సహాయము చేయవచ్చు, వాటి కార్యకలాపాలపై నివేదికలు స్వీకరించి పరిశీలించవచ్చు.

టోంకింగ్ డెల్టాలో తీవ్ర పోరాటాలు

హానోయ్ ని బ్రిటిష్ పౌరులు ఖాళీ చేయాలని హెచ్చరిక

[illegible]

...నీటి, సేనలు నేడు హానోయ్ కి 20 మైళ్ల ... అనే పట్టణాన్ని పోరాటమేమీ లేకుండా ఖాళీచేసుకున్నవి.

ఫ్రెంచిసేనల ఉపసంహరణ

[illegible]

గ్యాటిమాలాలో వామపక్ష ప్రభుత్వ పతనం

మహత్తర విజయమని డలెస్ ఆనందం

వాషింగ్టన్, జూన్ 30: గ్యాటిమాలాలో వామపక్ష ప్రభుత్వం కూలిపోవటమన్నది నూతన మహత్తర విజయమని అమెరికా విదేశాంగమంత్రి, డలెస్ నేడిక్కడ వర్ణించారు. అయితే కమ్యూనిజం ఇంకా అంతటా ఒక ప్రమాదంగానే వున్నదని ఆయన అన్నారు.

అమెరికన్ ప్రజల నుద్దేశించి రేడియోలో మాట్లాడుతూ ఆయన ఈ హర్షం వెల్లడించారు.

[illegible]

యుద్ధవిరమణ

గ్యాటిమాలాలో పోరాటం నిలిచిపోయిందని ... తెలిసింది. ...ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని గ్యాటిమాలా ... ప్రభుత్వ నాయకుడు కర్నల్ ... ఆదేశించారు.

ప్రస్తుతం ... జరుగు...

బొంబాయిరాష్ట్ర గవర్నరుగా డా॥ కట్జూను నియమిస్తారా?

న్యూఢిల్లీ, జూన్ 30: బొంబాయి గవర్నరు పదవి చేపట్టే ... సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ సెలవు పుచ్చుకోగా, ఆ స్థానంలో డా॥ కట్జూను గవర్నరుగా నియమిస్తారని అనుకుంటున్నారు.

డా॥ కట్జూను బొంబాయి గవర్నరుగా పంపిస్తే, కేంద్రంలో హోం మంత్రి పదవికి మరొకరిని నియమించవలసి వస్తుంది. అందువల్ల కేంద్రమంత్రి మండలిలో కొన్ని మార్పులు జరగాలి.

...

ప్రధానమంత్రి తాను సిమ్లా నుండి వెనక్కి వచ్చిన తరువాత ఈ ... గురించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తున్నది.

"కమ్యూనిస్టు రాజ్యాలతో సరసన శాంతియుతంగా మనుగడ అసాధ్యం"

—ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 30: "సోవియట్ యూనియన్ వైఖరిలో దురాక్రమణ ధోరణి అగుపిస్తున్నది. అందువల్ల తూర్పు, పశ్చిమ రాజ్యాలు పక్క పక్కనే శాంతియుతంగా వర్ధిల్లటమన్నది సాధ్యమయ్యేట్లు కనిపించదు" అని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

...

ఎవరికయినా స్వాతంత్ర్యాన్ని అంటగట్టే ఒప్పందాలను వేటినీ అమెరికా గుర్తించదని ఐసెన్‌హోవర్ ఉద్ఘాటించారు. ఇండోచైనా విభజించబడి, కొంతభాగం కమ్యూనిస్టుల అధీనంలోకి వడితే విమర్శిస్తారా, అని అడగ్గా, ఐసెన్‌హోవర్ ఇచ్చిన జవాబు ఇది.

ఆగ్నేయాసియా దేశాలు పరస్పర నిరాక్రమణ ఒప్పందాలు చేసుకోవాలనే బ్రిటిష్ సూచనను గురించి అభిప్రాయం అడిగినప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు.

సోవియట్ ప్రధాని

మాలెంకోవ్ ను కలుసుకునే విషయమై బ్రిటిష్ ప్రధాని చర్చిల్ చేసిన ప్రత్యేక సూచన లేవనెత్తలేదని ఐసెన్‌హోవర్ తెలియజేశారు.

ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ

వాషింగ్టన్, జూన్ 30: ఆగ్నేయాసియా ... రాజ్యాలు (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అమెరికా) నేడు ప్రకటించినవి.

ఈ ఒప్పందం కోసం సత్వర చర్యలు తీసుకోవాలని చర్చిల్, ఐసెన్‌హోవర్లు చేసిన సంయుక్త ప్రకటనకు ఆంజూస్ ప్రతినిధుల హర్షం వెల్లడించారు.

ఈ రక్షణ వ్యవస్థపై అమెరికన్, బ్రిటిష్ నిపుణులు కొద్దిరోజుల్లోనే సంప్రదింపులు ప్రారంభిస్తారని అమెరికా విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

సోవియట్ రహస్య పోలీసుదళం

పెట్రోవ్ వివరణ

మెల్బోర్న్, జూన్ 30: సోవియట్ రహస్య పోలీసుదళం — ఎం. వి. డి. — చరిత్రను ఆస్ట్రేలియాలో తల దాచుకున్న సోవియట్ రాయబార కార్యాలయ ఉద్యోగి పెట్రోవ్ నేడిక్కడ రాయల్ కమిషన్ ఎదుట వివరించాడు.

తాను కాన్‌బెర్రాలోని సోవియట్ రాయబారి కార్యాలయంపై కాపలా కాస్తుండేవాడినని అతడు తెలియజేశాడు. తన అసలు పేరు షారోకోల్ అనీ, తరువాత కమ్యూనిస్టు అభిమానంతో (ప్రోలిటార్స్కీ) అని పెట్టుకున్నాననీ, తరవాత స్వీడన్ కు ప్రతినిధిగా వెళ్లినప్పుడు ఉపవిదేశాంగ మంత్రి ... పెట్రోవ్ అని మార్చుకున్నాననీ ... [illegible]

భూదాన యజ్ఞం విఫలమైతే సత్యాగ్రహం

—ఆచార్య బావే సూచన

బెటియా, జూన్ 30: భూమిలేనివారికి భూములు యిచ్చేనిమిత్తం తాను ఇప్పుడు అనుసరిస్తున్న భూమిసేకరణ విధానం విజయవంతం కాకపోయినట్లయితే, సత్యాగ్రహం ప్రారంభించవచ్చునని ఆచార్య వినోబాభావే బృందావన్ లో జరిగిన భూదాన్ వర్కర్ల సభలో సూచించారు.

సుమారు 10 వేలమంది హాజరయిన మరొక సభలో ప్రసంగిస్తూ భూములను ... కాదని అన్నారు.

నిజానికి పెద్ద పెద్ద ఖండాలపై యాంత్రిక వ్యవసాయం జరపడంకన్నా, చిన్న చిన్న భూములపై సరిగా సేద్యం చేస్తేనే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని ఆయన అన్నారు.

పెద్దరైతులందరూ తమ భూములలో ... తమక్రింద పనిచేసే వారికి వదలాలి. అప్పుడే వాళ్లు ... కలిసి ... కృషి చేసి, ఫలాలను పంచుకోవచ్చు. ఇది విజయవంతమైతే ... అవసరమే ఉండదని ఆయన అన్నారు.

భారతప్రభుత్వ వైదేశిక విధాన విశిష్టత

హిమాచల ప్రదేశ్ కాంగ్రెస్ వాదుల సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

సిమ్లా, జూన్ 30: ఇండియా అనుసరిస్తున్న స్వతంత్రమైన విదేశాంగవిధానాన్ని విదేశీరాజ్యాలు గణించక తీరని పరిస్థితి ఏర్పడుతున్నదని భారతప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు హిమాచల ప్రదేశ్ కాంగ్రెసు వాదులయు, కాంగ్రెసు కార్యకర్తలయు సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి కొరియా సంగతిని ప్రస్తావించి, అదిలో చాలా రాజ్యాలు ఈ సమస్యను గూర్చి ఇండియా గణించడానికి నిరాకరించారు. అఖరికి ఇండియా ఏమి చెప్పిందో, దాన్ని అంతాతలను అవగతించవలసి వచ్చింది అని వివరించారు. [illegible]

హైకోర్టు అప్పీళ్ళు దాఖలు చేసుకోడానికి జూలై 1 నుంచీ ఏర్పాట్లు

గుంటూరు, జూను 30: ముఖ్యమైన ... [illegible]

గోవా పరిస్థితులు

బొంబాయి ప్రభుత్వంతో కేంద్ర సంప్రదింపులు

బొంబాయి, జులై 1: గోవాలో పరిస్థితులను భారత ప్రభుత్వం ... [illegible]

అణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

లండన్, జూను 30: ... [illegible]

విదేశాలకు పప్పు దినుసుల ఎగుమతి

కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 30: 1954 ... [illegible]

యెమెన్-బ్రిటన్ తగాదా

[illegible]

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ ద్వితీయ 1954 సం॥ జూలై 2 శుక్రవారం శు॥ ద్వితీయ 14-46 పుష్య రా 1-24 వర్జ్యం 9-36 ల 11-11 వ.

శు॥ తృతీయ జూలై 3 శనివారం శు॥ తృతీయ 14-6 ఆశ్రే రా 1-46 వర్జ్యం 14-24 ల 16-2వ.

ఆంధ్రపత్రిక

శ్రీ జయ సం॥ ఆషాఢ శు॥ ద్వితీయ శుక్రవారం

వాషింగ్టన్ చర్చల పర్యవసానం

వాషింగ్టన్ సంప్రతింపులు ఫలితంగా ప్రపంచశాంతి స్థాపనావకాశాలు హెచ్చినట్లు బ్రిటిష్ ప్రధానమంత్రి చర్చిల్ ప్రకటించారు బ్రిటిష్ ప్రధానమంత్రి, విదేశాంగమంత్రులతో జరిపిన సంప్రతింపులు సమాప్తమైన తర్వాత అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవరు అమెరికా, రష్యాలు సహచర దేశాలుగా వుండలేవని, అలా వుండగల స్థితిని సాధించడం అంతసులభం కాదని ప్రకటించారు. చైనా, భారత దేశాలు ఇరుగుపొరుగు రాజ్యాలుగా వుండి, అత్యంత స్నేహంగా వుండగలిగినప్పుడు, అదేవిధముగ రష్యా, అమెరికాలు వాటి సంబంధాలను తీర్చి దిద్దుకోనులేక ఎందుకు సాధ్యంగాదో తెలియదు.

వాషింగ్టన్ సంప్రతింపులు ప్రపంచశాంతి స్థాపనకు సంబంధించిన సమస్యలపై జరుగలేదు. ఇండో - చైనాలో యుద్ధవిరమణను సాధించగలమనే విశ్వాసం బ్రిటిష్ రాజ్యాంగ తంత్రజ్ఞులకు కల్గగానే ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ విషయంలో బ్రిటన్ వైఖరిలో కొంత మార్పు వచ్చింది. కామన్వెల్తు రాజ్యాలలో ముఖ్యంగా భారత దేశంలో, ఈ ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికకు తీవ్రప్రాతికూల్యం వున్నది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రభుత్వాలు మాత్రమే ఈ రక్షణ వ్యవస్థ స్థాపనకు సుముఖంగా వున్నవి.

ఆస్ట్రేలియా విధానంకూడా ఈ వ్యవస్థస్థాపనకు అంత అనుకూలంగావున్నదని చెప్పడానికి వీల్లేదు. ఆగ్నేయాసియా రాజ్యాలన్నిటి అంగీకారాన్ని పొంది ఆ రాజ్యాల సమ్మతితో ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయులేని సందర్భంలో, ఆ రాజ్యాలను కాదని ఏర్పాటు చేసే రక్షణవ్యవస్థ నిరుపయోగం కాగలదని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి కేసీ స్పష్టంగా ప్రకటించాడు. కొలంబోలో సమావేశమైన అయిదు రాజ్యాలలో బర్మా, ఇండోనీషియా, భారత దేశాలు ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థను ఆమోదించలేదు. ఆసియాలో "శాంతి ప్రాంతము"ను ఏర్పాటుచేయుడానికి ఈ దేశాలు ప్రయత్నిస్తున్నవి. ఈ ప్రయత్నాలు ఫలప్రదం కావాలని చైనాకోరుతున్నది. ఈ విధమైన శాంతి ప్రాంతి స్థాపనలో చైనాకూడా తన పాత్రను నిర్వహించడానికి సిద్ధముగా వున్నది.

శాంతి సాధనకు ప్రయత్నించే పాశ్చాత్య రాజకీయవేత్తలు ఆసియాలో జరిగే ఈ ప్రయత్నాలను గమనించనంతకాలం వారిప్రయత్నాలు ఫలించే అవకాశం ఏమాత్రం లేదు. ప్రతి ఒక్కరూ శాంతిని సునస్ఫూర్తిగా కాంక్షిస్తే శాంతి ఎన్నటికీ అలభ్యం కాదు అమెరికా, రష్యాలు సహచరరాజ్యాలుగా వుండజాలవని అమెరికా అధ్యక్షుడు భావించినంత కాలం వారు రష్యాతో ఏరైన మార్గాన వ్యవహరింపలేరు. సమితిలో చేరిన దేశాలన్నీ ఏకప్రపంచంలో వాటి వాటి పద్ధతిలో అభివృద్ధిపొందగలవు అమెరికా, రష్యాలు ఈ విషయాన్ని గ్రహించి వ్యవహరించాలి.

ఇప్పటికీ యూరపు రక్షణ వ్యవస్థ, ఫ్రాన్సు, ఇటలీలు ఆమోదించనందువల్ల ఏర్పడలేదు. ఇక ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ స్థాపనకు ఎంతకాలంపట్టునో వూహింపవలసిందే. వాషింగ్టన్ సంప్రతింపుల ఫలితంగా బ్రిటన్ వైఖరిలో కొంతమార్పు వచ్చియుండవచ్చును. అందువల్ల శాంతి సన్నిహితము కాలేదు; శాంతి స్థాపనావకాశాలువృద్ధికాలేదు. యథాస్థితి స్థిరపడింది.

పాస్‌పోర్టులు ఇచ్చే అధికారం

కేంద్రప్రభుత్వం తీసుకునే అవకాశం

కర్నూలు, జూన్ 30 : పాస్ పోర్టులు ఇచ్చే విషయంలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించడానికి గాను సుమారు నాలుగు నెలల్లో యీ అధికారాన్ని రాష్ట్రప్రభుత్వాలవద్ద నుంచి కేంద్రప్రభుత్వం తీసుకోవటుందని భారతప్రభుత్వ పాస్ పోర్టుల శాఖ ప్రధానాధికారి, బి. డి. బ్రాటన్ ఈవేళ ఇక్కడ అన్నారు.

ఈ విషయంగురించి ఇక్కడ విచారించగా రాష్ట్రప్రభుత్వాల వద్దనుంచి ఈ అధికారాన్ని కేంద్రప్రభుత్వం సెప్టెంబరులో తీసుకోవచ్చునని తెలిసింది.

ఈ అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోనే విషయం గురించి రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో మాట్లాడడానికి గాను తాను రాష్ట్రాలలో పర్యటిస్తున్నానని బ్రాటన్ చెప్పారు.

ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ పుల్లారెడ్డిగారిని ఆయన ఈవేళ ఇక్కడ కలుసుకున్నారు బ్రాటన్ రేపు ఇక్కడినుంచి మద్రాసు వెళతారు.

విజయవాడలో 6 దుక్కుల వర్షం

పల్లపుప్రాంతాలు జలమయం

టెలిగ్రాఫ్ లైన్లకు అటంకం

విజయవాడ, జూలై 1. ఈ పట్టణంలోను పరిసరప్రాంతాలలో, నిన్న అర్ధరాత్రి, ఐదు లేక ఆరు దుక్కుల వర్షంపడింది. పట్టణంలో ని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమైనవి. టెలిగ్రాఫ్ టెలిఫోన్ లైన్లకు ఆటంకం కలిగింది. గన్నవరం విమానాశ్రయంవద్ద 2 అంగుళాల 30 సెంట్ల వాన (4 దుక్కులపై చిలుకు) పడినట్లు అబ్జర్వేటరీ తెలిపింది.

మదనపల్లి పరిసరాల్లో వర్షం

మదనపల్లి, జూన్ 30: నిన్న సాయంత్రంయీప్రాంతంలో రెండుదుక్కుల వర్షం పడింది. వ్యవసాయపు పనులు ప్రారంభించడానికి యీ వర్షం చాలా ఉపయోగపడుతుంది.

రాజధాని వార్తలు

కర్నూలు, జూలై 1: ఆర్. డాగ్లా గారికి బగులు యూసాం సిటీనేకరణ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగాను వై. సత్యనారాయణ మూర్తిగారు యూసాం అడ్మినిస్ట్రేటర్ గా పనిచేస్తారని ఇక్కడికి వచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

* * *

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవ సందర్భంలో గుంటూరులో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి గాను ఆంధ్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు రేపు ఉదయం ఇక్కడినుంచి గుంటూరు బయలు దేరి వెళుతున్నారు.

దేశాభ్యుదయప్రణాళికలలో శ్రామికశక్తికి ప్రాధాన్యం

హైద్రాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘ మహాసభలో శ్రీ ఖడ్గేకర్ హెచ్చరిక

వరంగల్లు, జూన్ 28. జూన్ 26, 27 వ తేదీలలో హైద్రాబాదు రాష్ట్ర మజ్దూర్ సంఘ అయిదవ వార్షిక మహాసభలు ఇచ్చట జంగేటి వెంకటయ్యగారి భవనంలో జరిగినవి. రాష్ట్రంలోని 50 కార్మిక సంఘాల ప్రతినిధులు, శ్రీయుతులు యస్. వి. గిరి, సోమయాజులు, కె. ఆర్. అబ్బయ్య, పి. లక్ష్మీనారాయణగారలు ఈసభలో పాల్గొన్నారు.

శ్రీ బి. యస్. మహాదేవసింగు ఈ సభలకు అధ్యక్షత వహించారు. అఖిల భారత హింద్ మజ్దూర్ సంఘాధ్యక్షులు శ్రీ ఖడ్గేకర్ సభలను ప్రారంభించారు.

ఖడ్గేకర్ ప్రసంగం

ఈ మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జి. రాధాకిషన్ గారు ప్రతినిధులను నాయకులను ఆహ్వానిస్తూ ఉపన్యసించిన పిమ్మట శ్రీ ఖడ్గేకర్ మాట్లాడుతూ భారత స్వతంత్రం తరువాత తమ కష్టములు తొలగునని ఆశించిన కార్మికుడు నేడు నిరాశగా జీవనాన్ని గడుపుతున్నాడు. భారత అభ్యుదయానికి, దేశపురోగతికి ఆరంభించబడిన ప్రణాళికఅయినను విజయవంతం గావటానికి శ్రామికశక్తి అత్యవసరము. అట్టి శక్తిని వినియోగించుటకూడా శ్రామికవర్గపు ప్రధాన భాధ్యత అయినను నేడు శ్రామికునిస్థితి దిగజారిపోతున్న దిఅనిఆయనఅన్నారు.

భారతప్రభుత్వప్రప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రకారం కోట్లకొలది ద్రవ్యమును వెచ్చించి తలపెట్టిన ప్రాజెక్టులు, డాములు, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఏ సమస్యను పరిష్కరించటం లేదనీ, కాగా రాష్ట్ర పతి పొందు వేతనముకన్న నాల్గురెట్లు అధిక వేతనముల తీసుకొను విదేశీయ నిపుణుల పేరనూ, విదేశీయ పెట్టుబడుల పేరనూ ఈ తలపెట్టిన ప్రణాళికలు ఆధారపడవలసి వచ్చినదనీ ఆయన ఆరోపించారు. సమాజనిర్మాణ కార్యక్రమాలను గూర్చి మాట్లాడుతూ, "నిరుద్యోగులైయున్న లక్షలాది శ్రామికుల కిందులో పులేదు" అని ఆయన విమర్శించారు.

రెండవ జాతీయ పంచవర్షప్రణాళిక నిర్వహణకై జాతీయ ఋణముల సేకరించుటకు ప్రభుత్వ మారంభించిన ఉద్యమాన్ని శ్రీ ఖడ్గేకర్ ప్రశంసించినారు. "విదేశీయ పెట్టుబడులకన్న దేశీయులనుండి ఇట్టి ఋణ సేకరణ ఉత్తమమని" ఆయన అంటూ ఈ రెండవ ప్రణాళిక ద్వారానైనా లక్షలాది శ్రమజీవుల శ్రేయస్సుకై తగు చర్యగైకొనబడునని ఆశిద్దాం" అని ఆయన ఆశాభావాన్ని వెల్లడించారు.

కార్మిక శ్రేయస్సుకంటూ ఈమధ్య పార్లమెంటులో చేయబడిన "లేబర్ ఇన్సూరెన్సు" శాసనము వివి కొన్ని రాష్ట్రములలోనో తప్ప దేశమంతటా ఆచరణలో నుంచబడలేదనీ, కాగా బట్టలమిల్లులలో "లేవనలై జేపన్" పద్ధతి ప్రవేశపెట్టు శాసనమును కేంద్రముచేయచూస్తున్నదనీ, ఇది జరిగినచో లక్షలాది శ్రామికులకు నిరుద్యోగమే శరణ్యమన్నారు.

"గడచిన సంవత్సరమునుండి దేశంలో అధికోత్పత్తి జరిగినను, సామాన్యప్రజయొక్క జీవనప్రమాణము పెరగనందున, వారి కొనుగోలుశక్తి యథాతథంగా ఉన్నందున దేశంలో చెప్పుకోతగిన మార్పేమీ జరగలేదని"ఆయన అన్నారు.

తన ఉపన్యాసమును ముగిస్తూ, హింద్ మజ్దూర్ సభ నాయకత్వమున కార్మికశక్తిని ఇతోధికంగా సంఘటితపరచుటకు అవిరళకృషి సల్పవలసినదిగా ఆయన ప్రతినిధులకు ఉద్బోధించినారు.

శ్రీ మహాదేవ్‌సింగ్ ప్రసంగం

శ్రీ మహాదేవ్ సింగ్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ప్రపంచాన్ని అన్నివైపులా యుద్ధ మేఘములావరించియున్న ఈ తరుణంలో ప్రపంచ కార్మికులు సంఘటితులై యుద్ధ ప్రయత్నములలో ఒక్కరు కూడా పాల్గొనకుండా, చేయూతనివ్వకుండా యీయుద్ధోన్మాదుల చర్యల నరికట్టాలని" హెచ్చరించారు.

"కార్మిక సమస్యలవిషయంలో ప్రభుత్వమనుసరించుచున్న అస్పష్ట విధానాన్ని ఆయన విమర్శించారు. ఇట్టివిధానంవల్ల ఇటు కార్మికులుగాని, అటు యాజమాన్యముగాని సంతృప్తిగాలేరన్నారు.

దేశము నెదుర్కొంటున్న నిరుద్యోగసమస్యను నిర్మూలించటానికి దేశవ్యాప్తమైన ఏకపద్ధతి నవలంబించవలెనని హింద్ మజ్దూర్ సభ అనేకపర్యాయాలు ప్రభుత్వమును హెచ్చరించినను, ప్రభుత్వను తమ సూచనలను పాటించలేదన్నారు. -

కార్మికశక్తిని సుసంఘటిత పర్చుటానికి ప్రతికార్యకర్త ముందడుగు వేయాలని ప్రతినిధులను కోరినారు.

బహిరంగసభ

నిన్న సాయంకాలం ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. ఈ సభకు శ్రీ జి. రాధాకిషన్‌గారు అధ్యక్షత వహించినారు. స్థానిక మజ్దూర్ సంఘమునకు చెందిన యూనియన్ల కార్మికులు ఊరేగింపుగా జహీరంగ సభాస్థలమునకు విచ్చేశారు. శ్రీయుతులు: ఖడ్గేకర్, మహదేవ్ సింగ్, ఎస్. వి. గిరి గారలు మాట్లాడుతూ "హింద్ మజ్దూర్ సంఘం" కార్మికులకు గావించుచున్న శ్రేయఃకార్యముల వివరించారు. ఐక్యంగా ఉంటూ తమ న్యాయమైన హక్కులకై పోరాడే కార్మికులను చీలదీసి సంఘటనను విచ్ఛిన్నం పరచటానికి, జరిగే ప్రయత్నాలను ఎదుర్కొంటూ శ్రామికుల హక్కులకై హింద్ మజ్దూర్ సంఘం పోరాటం కొనసాగించుచున్నదనీ, ఇట్టి సంస్థను మరింత పటిష్ఠం చేయడానికి ప్రతి శ్రామికుడూ పూనుకోవాలని ఉద్బోధించారు. పరిశ్రమలను జాతీయంచేసి అభివృద్ధి పరచడానికి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఉద్దేశింపబడిన అనేక ప్రయోజనాత్మకమైన మార్గాలను తమ సంఘం ప్రభుత్వానికి సూచించినా వినటం లేదనీ, నిజాం రాజుకొన్ని, అతని కోట్లకొలది ద్రవ్యనిధిని రక్షిస్తున్నదనీ ఆరోపించారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ అడపాల సత్యనారాయణ రావుగారి ధన్యవాదములతో సభ సమాప్తమైంది. (స్వ. వి.)

కిరసనాయిలు ధర తగ్గింపు

కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 30: విమానాలకీ, మోటారుబళ్లకీ వినియోగించే పెట్రోలు మినహా మిగతా భారీ పెట్రోలియం వస్తువుల అన్నిటికీ అమ్మకపు ధరలలో తగ్గింపుచేస్తూ కేంద్రప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

రేపటినుంచి ఈ తగ్గింపు అమలు జరుగుతుంది. యీతగ్గింపు ఈవిధంగా వున్నది:

కిరోసిన్ నూనె: ఎనిమిది గాలనుల యూనిట్ కి ఒకఅణానుంచి రెండణాల వరకు.

లైట్ డీసెల్ నూనె: టన్నుకి 3-8-0 నుంచి రు. 5-8-0 వరకూ.

కొలుములకి వాడే నూనె: టన్నుకి 3-8-0 నుంచి 4-13-0 వరకూ.

హైస్పీడ్ డీసెల్ నూనె గాలన్‌కి 8 పైసలనుంచి 9 పైసలవరకూ.

దూరపు ప్రాంతాలనుంచి వస్తున్న నూనెలపై సర్ చార్జి విధింపు తొలగినందువల్ల ఈ తగ్గింపు సాధ్యమైనదని కేంద్రవర్తకశాఖ ప్రకటన ఒకటి తెలియజేస్తుంది.

దూరపు ప్రాంతాలనుంచి దిగుమతులు తగ్గించి, పైలైనంతవరకూ దగ్గర ప్రాంతాలనుంచే దిగుమతి చేసేవిధానం ప్రభుత్వం అనుసరించడం ప్రారంభించినందువల్ల రవాణాచార్జీలు తగ్గినవనీ, దానివల్లనే ఈ అమ్మకపు ధరలు తగ్గించడానికి సాధ్యమయినదనీ ఆ ప్రకటన వివరించింది.

ఖద్దరు, చేనేత, ఇతర కుటీర పరిశ్రమలకు కేంద్రప్రభుత్వ గ్రాంట్లు; ఋణాలు

న్యూఢిల్లీ, జూన్ 30 : భారత దేశంలో వివిధ రాష్ట్రాలలో ఖాదీ పరిశ్రమ, చేనేత పరిశ్రమ లఘుపరిశ్రమల అభివృద్ధి, కుటీరపరిశ్రమల అభివృద్ధి వీటిని పురస్కరించుకొని కేంద్రప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు; అప్పులు, అడ్వాన్సులు మరికొన్నింటిని మంజూరుచేసింది.

ఇట్లు హైద్రాబాదుకు 7 లక్షల 12 వేల 5 వందలుఅప్పుగాను, 2 లక్షల 14 వేల 5 వందలు గ్రాంటుగాను ఇస్తున్నది. ఈ అప్పులను హైద్రాబాదుప్రభుత్వం 14 వేల కొత్త మగ్గాలను నెలకొల్పడానికి ఉపయోగిస్తుంది. గ్రాంటును ఇప్పడువున్న మగ్గాల్లో 5 వేల మగ్గాలను బాగుచేయించడానికి కొత్త సాంకేతిక సామగ్రిని తెప్పించడానికి బహుమతులు అవి యివ్వడానికి వినియోగిస్తుంది.

అట్లాగే రాష్ట్రంలో లఘు పరిశ్రమలను అభివృద్ధిలోకి తెచ్చేందుకుగూడా కేంద్రం హైద్రాబాదుకు 1 లక్ష 11 వేల రూపాయలు అప్పుగా ఇస్తున్నది. ఈ మొత్తాన్ని హైద్రాబాదుప్రభుత్వం చర్మపరిశ్రమను పెంపొందించడానికి ఆ పరిశ్రమలో శిక్షణ ఇచ్చేందుకు శిబిరాలను పెట్టడానికి వినియోగిస్తుంది.

కేంద్రప్రభుత్వంవారు, ఈ పట్టున అఖిలభారత ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డువారికి ఖాదీ హోండే ఏర్పాటుకు 2 లక్షల 50 వేల రూపాయలు గ్రాంటు క్రింద ఇచ్చారు. వీరి అధ్వర్యంలో నడుస్తున్న సౌరాష్ట్ర రచనాత్మక సమితి (రాజకోట) కి గాను లక్ష రూపాయలను అప్పుగా ఇవ్వడానికి అంగీకరించారు. గ్రామాల్లో చర్మపరిశ్రమ అభివృద్ధికిగాను కేంద్రంవారు ఈ బోర్డువారికి 3 లక్షల 74 వేల 6 వందల రూపాయల గ్రాంటును మంజూరుచేశారు. 2 లక్షల 13 వేల 2 వందల రూపాయలు అప్పుగా ఇస్తున్నారు. ఈ మొత్తాల్లో గ్రాంటును ప్రస్తుతంవున్న చర్మ పారిశ్రామిక శిక్షణ ఉత్పత్తి కేంద్రాలకు (ఇవి ఒక్క అందాకా వున్నాయి.) సబ్సిడీలు ఇవ్వడానికీన్నీ, అప్పును కొత్త కేంద్రాలను స్థాపించడానికిన్నీ వినియోగిస్తారు.

ఈ బోర్డువారి అధ్వర్యంలో నడుస్తున్న దంపుడు బియ్యం పరిశ్రమ అభివృద్ధికి 50 వేల రూపాయలు కేంద్రం అప్పు ఇస్తున్నది.

రాష్ట్రాలలో హైద్రాబాదు గాక పశ్చిమ బెంగాలు, బీహారు, భోపాలు, అజ్మీరు, మైసూరు, పెప్సూ, త్రిపుర రాష్ట్రాలు ఈ సహాయాన్ని పొందుతున్నాయి. బీహారు చేనేత పరిశ్రమ అభివృద్ధికి 8 లక్షల రూపాయలను అప్పుగాను, 2 లక్షల 42 వేల 920 రూపాయలను గ్రాంటుగాను కేంద్రం ఇస్తున్నది. పశ్చిమ బెంగాలుకు కొత్త అమ్మకం దుకాణాలను తెరిచేందుకు, బహుమతులను ఇచ్చేందుకు, ప్రచారం చేసేందుకు 2 లక్షల 39 వేల 340 రూపాయలు గ్రాంటుక్రింద మంజూరు చేస్తున్నది. కొత్త దుకాణాలు తెరిచేందుకు, బహుమతులు ఇచ్చేందుకు, ప్రచారంచేసేందుకు మైసూరుకు 25 వేల రూపాయలు మంజూరుచేస్తున్నది. పెప్సూకు 18445 రూపాయలు గ్రాంటు క్రింద మంజూరుచేస్తున్నది. భోపాలుకు 50 వేలు, అజ్మీరుకు 42 వందలు, త్రిపురాకు 2945 రూపాయలు ఇస్తున్నది. [illegible] 20920 రూపాయలు గ్రాంటు ఇస్తున్నది.

ఫ్రెంచిఇండియా ధోరణి

ఢిల్లీ అధిక్షేపణ

పాండిచేరి, జూన్ 30 : జూన్ 27 వ తేదీన ఇండియా సరిహద్దు ప్రాంతంలో దురాక్రమణకి తలపెట్టిన ఫ్రెంచి సైనికుల ధోరణివల్ల భారత రాయబారి ఫ్రెంచిఇండియా హైకమిషనరుకు తీవ్ర అధిక్షేపణ తెలియజేశారు.

కర్రపట్టుకుని, ఫ్రెంచి జెండాలు ఎగురవేస్తూ బయల్దేరిన 300 మందిని వెంటపెట్టుకుని 50 మంది ఫ్రెంచి యూరపియన్ సాయుధ సైనికులు ఇండియా సరిహద్దు ప్రాంతంలోని ఫ్రెంచిఇండియా గ్రామం కూడుకూరులోకి చేరి సరిహద్దు అవతల ఇండియా ప్రాంతంలోని భారతీయులని బెదిరించారట.

ఇంతలో సరిహద్దు ప్రాంతంలో గస్తీ తిరిగే భారతపోలీసుదళంవచ్చి, దురాక్రమణకి ఫ్రెంచి సైనికులు పూనుకుంటే, తిరగబడడానికి తయారుగా కూర్చున్నారు.

కొంతసేపు చూచి, ఫ్రెంచి సైనికులూ, వారి ముఠా, పుదుచ్చేరికి వెళ్లిపోయారు.

వీళ్లు గుమిగూడిన కోడుకూరుకి, అరమైలు దూరంలో, ఇటీవల విముక్తిపొందిన పలసమన్నడిపేట ఉంది.

ఈ సైనికులు అక్కడికి వెళ్లాలంటే ఇండియా ప్రాంతం మీదుగా వెళ్ళవలసిందే.

ఫ్రెంచి అధికారులు ఈ మన్నడిపేటలోకి సాయుధ సైనికులనీ, గూండాలనీ పంపడానికి ఈ ప్రయత్నం చేశారని ఇక్కడి రేవునలిస్టు వర్గాలు అభిప్రాయ పడుతున్నారు.

ఆయుధాలస్వాధీనం

నాగపట్టణం, జూన్ 30. ప్రభుత్వ లైసెన్సులు పొంది, సక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న కారైక్కాల్ రేవునలిస్టు సభ్యులందరినీ, ఫ్రెంచిండియా అధికారులు ఇక్కడి కేంద్ర పోలీసు ఠాణాకు పిలిపించి, ఆ రివాల్వర్లూ తుపాకులూ స్వాధీన పరచుకున్నారట.

వీటిని తీసికున్నట్లు ఎవ్వరికీ రసీదులు ఇవ్వలేదు. త్వరలో ఒక ప్రకటన చేస్తామని చెప్పి వీళ్ళనిపంపి వేశారట.

నేరాలు చేసి పెద్ద శిక్షలు పొంది వచ్చినవాళ్ళకి అధికారులు కొత్త లైసెన్సులు ఇస్తున్నారని కూడా తెలుస్తాంది. వీళ్లనిమంచి వాళ్ల జాబితాలో అధికారులు చేర్చినట్లు తెలుస్తుంది.

హైద్రాబాద్ రాజధానిగ విశాలాంధ్రఏర్పడాలి

కమిషన్‌కు విజ్ఞప్తుల పరంపర

హైద్రాబాదు, జూన్ 30. హైద్రాబాదుహోమ్‌మంత్రి డి జి బిందూ, వ్యవసాయ శాఖామంత్రి డాక్టరు చెన్నారెడ్డి, విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావు, హైద్రాబాద్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు వి డి దేశ్‌పాండే, ప్రజాసోషలిస్టు పార్టీ రాష్ట్ర మజ్దూర్ సంఘ అధ్యక్షుడు బి ఎస్. మహదేవ్‌సింగ్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణీధర్ సంఘీ, మరికొందరు ఫజల్ అలీ కమిషన్‌ను రెండవ రోజున కలుసుకున్నారు.

కొందరు విశాలాంధ్ర నిర్మాణం చెయ్యాలనీ, మరి కొందరు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కావాలనీ, బహుకొద్దిమంది హైద్రాబాద్‌ను యథాతథంగా ఉంచాలనీ విభిన్నాభిప్రాయాలను ఇవాళ కలుసుకున్నవారు వ్యక్తపరచినట్లు భావించబడుతోంది.

కాంగ్రెసు శాసన సభ్యుడు పండిత్ శ్రీ నరేందర్ జీ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ, దేశభద్రతకూ, సమైక్యతకూ భాషారాష్ట్రాలు ప్రమాదకరమని వివరించినట్లు తెలుస్తోంది.

మాజీ నగర పోలీసు కమీషనర్ ఎస్. ఎన్. రెడ్డిగారు భాషారాష్ట్రాల నిర్మాణ వాంఛగాఢంగా ఉన్నదనీ, తప్పనిసరిగా జరిగితీరవలసిందనీ రెండు రాష్ట్రాలవాదం సముచితమైనదికాదనీ, శక్తిసామర్థ్యాలను ముక్కచెక్కలు చేయటానికి దోహదమిస్తుందనీ తెలియజేశారట. భాషారాష్ట్రాలే ఏర్పరుపదలిస్తే, విశాలాంధ్రనే నిర్మించాలి కాని ప్రత్యేక తెలంగాణారాష్ట్రాన్ని ఏర్పరచరాదన్నారు. ప్రస్తుత రాష్ట్రాల సరిహద్దులన్నీ, తుడిచిపెట్టి, కేంద్రంలో ఒకే ప్రభుత్వం, పార్లమెంటు ఏర్పరచి, స్థానిక పరిపాలనా వ్యవస్థలను నిర్మించాలనికూడా సూచించారు.

చెన్నారెడ్డిగారు రెండు తెలుగు రాష్ట్రాలను ఏర్పరచాలనీ, కొన్ని తెలుగు ప్రాంతాలను చేరిస్తే, తెలంగాణా ఆర్థికంగా, పరిపాలనాదృష్ట్యా స్వశక్తిమీద ఆధారపడగలదనీ తెలియజేశారు.

చెన్నారెడ్డిగారు హైద్రాబాద్‌లోని తెలుగు ప్రాంతాలనూ, మధ్యప్రదేశ్ లోని తెలుగు ప్రాంతాలనూ కలిపి ఏర్పరచే రెండవ తెలుగు రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక వివరాలను కూడా అందజేశారు.

మజ్దూర్ సంఘం

హైద్రాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘం తరఫున అధ్యక్షుడు బి. ఎస్. మహదేవ్ సింగ్, ఎస్. వి. గిరి, కె. సోమయాజులు గారలతో కూడిన రాయబారవర్గం రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడాలని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వీరు 50 నిమిషాలుపాటు కమీషన్‌తో సంప్రదించారు. మజ్దూర్ సంఘం తరఫున ఒక నివేదికనూ, శ్రీ మహదేవ్ వ్యక్తిగతంగా ఒక నవేదికనూ సమర్పించారట. ఇండియాను 24 రాష్ట్రాలుగా పునర్నిర్మించాలనీ, హిందీ, మరాఠీ, తెలుగు మాట్లాడే రాష్ట్రాలు చెరి రెండేసి రాష్ట్రాలు చెయ్యాలనీ, కర్ణాటక ప్రాంతాన్ని రెండు రాష్ట్రాలు చెయ్యవీలులేక పోయినా, కొన్ని చేర్చి రెండుగా ఏర్పరచ వచ్చునీ మహాదేవ్ సింగుగారు సూచించినట్లు తెలుస్తోంది. మూడు కర్ణాటక జిల్లాలు ఒక తెలుగు రాష్ట్రంలో ఉండ ఇచ్చగిస్తే, ఒకేఒక కర్ణాటక రాష్ట్రాన్ని ఏర్పరచ వచ్చునన్నారట.

పి. ఎస్. హనుమంతరావు (కాంగ్రెసు) గారు రాష్ట్రాన్ని యథాతథంగా ఉంచాలని కోరారని చెప్పబడుతోంది.

మల్లప్పకొల్లూరు, జనార్దన్ రావు దేశాయ్ గారలు కూడా కలుసుకున్నారు.

ముస్లిం ప్రముఖుని సూచన

హైద్రాబాదు, జూన్ 30: హైద్రాబాదునగరాన్ని, పరిసర గ్రామాలతో "సి" తరగతి రాష్ట్రంగా రూపొందించి, దానిని ఇండియాకు ఉపరాజధానిగా చెయ్యాలని అబ్దుల్ హసన్ సయ్యద్ అలీగారు ఇవాళ ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హోమ్‌మంత్రి అభిమతం

హోమ్‌మంత్రి డి. జి. బిందూ గారు హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు మరాట్వాడా ప్రతినిధులు కోరినట్టు బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర ఏర్పడాలని పునరుద్ఘాటించారని భావించబడుతోంది.

కాళేశ్వరరావుగారి అభిప్రాయం

విశాలాంధ్ర మహాసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు హైద్రాబాదు రాజధానిగా మూడున్నరకోట్ల ఆంధ్రులకు విశాలాంధ్రను నిర్మించాలని తెలిపినట్లు తెలుస్తోంది. రెండురాష్ట్రాల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ హైద్రాబాదులోని తెలుగు ప్రాంతాలతో ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే స్వశక్తిమీద నిలవలేదని వివరించారట.

శ్రీ ధరణీధరసంఘీ

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ రాయబారవర్గం మేయర్ శ్రీ ధరణీధర సంఘీ నాయకత్వాన కమీషన్‌ను కలుసుకొని రెండు రాష్ట్రాల వాదాన్ని వ్యతిరేకిస్తూ, విశాలాంధ్ర నిర్మాణం జరగాలని అభ్యర్థించారు.

శ్రీదేశ్ పాండే

హైద్రాబాద్ శాసనసభా ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. డి. దేశ్ పాండే దక్షిణాపథంలో ఒకే భాషకు బహురాష్ట్రాలసిద్ధాంతాన్ని అమలు పర్చరాదనీ, కొత్తగా ఏర్పరచాలనుకొంటున్న భాషారాష్ట్రాలు మరీ పెద్దవీకాద్దు, లేదా మరీ చిన్నవికావనీ, రెండు రాష్ట్రాలు ఏర్పరిస్తే ఆయాప్రాంతాల సాంస్కృతిక సమైక్యలకు భంగంవాటిల్లుతుందని, వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికి ఆ ప్రాంతప్రకృతి సంపదలను వినియోగించుకొనే అవకాశాన్ని లేకుండా చేయటమే అవుతుందనీ తెలియజేసినట్లు భావించబడుతోంది.

హైద్రాబాద్ రాజధానిగా ఒకే ఒక తెలుగురాష్ట్రమైన విశాలాంధ్రనూ, బొంబాయి రాజధానిగా సంయుక్తమహారాష్ట్రనూ ఆయా ప్రాంతాల ఆర్థిక, సంస్కృతీ అభ్యున్నతికి ఏర్పరచాలని అభ్యర్థించారట, హైద్రాబాద్ విభజన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికే రెండురాష్ట్రాలని నాదం లేవదీయబడిందనీ, అలాగే ప్రత్యేక మహావిదర్భ నిర్మాణాన్ని మరాట్వాడా ప్రాంతీయ వ్యతిరేకిస్తుందనీ వారు కాంగ్రెసువారం [illegible] తోంది.

మంత్రి చెన్నారెడ్డిగారు

వ్యవసాయ శాఖామంత్రి డాక్టరు

13 భాషల్లో రేడియో నాటికల పోటీ

అలిండియా రేడియో నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 29: పదమూడు భారతీయ భాషలలో రేడియో నాటికల పోటీ జరపడానికి ఆలిండియా రేడియోవారు నిర్ణయించారు.

హిందీ, ఉర్దూ, బెంగాలీ, పంజాబీ, మరాఠీ, గుజరాతీ, తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ, ఒరియా, అస్సామీ, కాశ్మీరీ భాషలలో ఈ పోటీ జరుగుతుంది.

రేడియో నాటకరచనను ప్రోత్సహించేనిమిత్తం ఈ పోటీ ఏర్పాటు చేయబడింది.

పోటీకిపంపే నాటికలు భారతీయ సంప్రదాయం, వాతావరణం కలిగి ఉండటం ప్రధాన నియమము:

ఈ 13 భాషలలోనూ, మూడేసి ఉత్తమనాటికలకు బహుమతులు ఇవ్వబడుతవి.

నిర్ణీత ప్రమాణాలను ఏ ఒక్క నాటికా అందుకోలేకపోతే, దేనికీ బహుమతులు ఇవ్వకపోవడం గాని, లేదా ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడంగాని జరుగవచ్చును.

ప్రతి భాషలోను ప్రథమబహుమతి 500 రూ.లు, ద్వితీయబహుమతి 300 రూ. లు, తృతీయ బహుమతి 100 రూ. లు.

పోటీకిపంపే నాటికలను ఏరేడియో స్టేషనుకైనా పంపవచ్చును. అయితే, పోటీ నిర్వహించే స్టేషన్లు ఈ క్రింది విధంగా ఉన్నవి.

ఢిల్లీ : హిందీ, ఉర్దూ, పంజాబీ భాషలలో వచ్చే నాటికలు.

కలకత్తా : బెంగాలీ, ఒరియా, అస్సామీస్.

మద్రాస్ : తమిళం, తెలుగు, మలయాళం.

శ్రీనగర్ : కాశ్మీరీ.

పోటీకి పంపే నాటికలు 1954 ఆగస్టు 31 లోగా చేరాలి.

1954 సెప్టెంబరు మాసాంతంలోగా ఫలితాలు ప్రకటించబడవచ్చును.

బీమా పథకం

హైద్రాబాదు, జూన్ 30 : దాదాపు 1½ లక్షల రూపాయలు ఏటా యిచ్చే రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్య యిన్సూరెన్సు ప్రణాళికను హైద్రాబాదు ప్రభుత్వం [illegible] చేసింది. ప్రభుత్వం [illegible] వంచు [illegible]

1954 [illegible] కార్మిక రంగంలో ప్రారంభింపబడుతుంది.

కాకినాడ కళాశాలలో సీట్లు

వీలయినంత ఎక్కువగా పెంచాలని పౌరసభ తీర్మానం

కాకినాడ, జూలై 1 : జిల్లా సౌరస్వరాజ్యసంఘం, న్యాయవాద సంఘం, గోదావరి వాణిజ్యమండలి, వర్తక సంఘం, రోటరీక్లబ్, వైద్యసంఘం మొదలయిన సంఘాల ప్రతినిధులూ, ప్రముఖ శాసనసభ్యులూ, పార్లమెంటు సభ్యులూ, సర్వత పౌరులలో ప్రముఖులూ నేటి ఉదయం ఈ పట్టణంలోని పురమందిరంలో శ్రీ వి. వి. కె. రంగాచారిగారి అధ్యక్షతన సమావేశమై యీ పట్టణంలోని పి. వి. ఆర్ గవర్నమెంటు కాలేజిలో జూనియర్ తరగతులనుంచి చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను ఎక్కువ చేయవలసినదిగానూ, కళాశాలకు నిర్మించబడుతున్న భవనాల నిర్మాణం పూర్తి అయ్యేవరకూ షిఫ్టు పద్ధతిలో నడిపించుమనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. తీర్మానం ప్రతులను ఆంధ్ర ప్రభుత్వానికి, ఆంధ్ర విశ్వ విద్యాలయానికి తదితర అధికారులకూ పంపించారు. (స్వ. వి.)

పి. ఇ. ఎన్. వ్యాప్తి

అంతర్జాతీయ రచయితల సభలో సూచన

లండన్, జూన్ 29 : భారత దేశంలో భాషా ప్రయుక్తంగా ప్రపంచ రచయితలసంఘ కార్యకలాపాలు వ్యాప్తికిగల అవకాశాలు పరిశీలించ వలసిందని ఆలిండియా పి. ఇ. ఎన్. కేంద్ర కార్యదర్శిని కోరుతూ నేడిక్కడ సమావేశమైన అంతర్జాతీయ రచయితల కాంగ్రెసు తీర్మానించింది.

(కవులూ, వ్యాసరచయితలూనవలా రచయితలూ కలిసి ఏర్పాటుచేసుకున్న అంతర్జాతీయ సంఘం పి. ఇ. ఎన్.అని వ్యవహరించబడుతున్నది.)

ఈసంఘం 26 వ వార్షికోత్సవం గతవారం ఆంస్టర్ డాంలో జరిగింది.

ఇండియాలో పి. ఇ. ఎన్. కార్యకలాపాలపై అజమాయిషీ ఆలిండియా పి. ఇ. ఎన్. కేంద్రానిదేననీ, ఈ విషయాలలో ఇండియా మరోక విధంగా నిర్ణయించకపోతే, ఈకేంద్రమే అన్ని నిర్ణయాలూ చేసుకోవచ్చనీ వీరు తీర్మానంచేశారు.

పి. ఇ. ఎన్. కేంద్రాలు ఇండియాలో దేశవ్యాప్తంగా నెలకొల్పడానికి తగిన సూచనలు చేయవలసిందని, ఇండియా కేంద్ర వ్యవస్థాపకురాలూ, కార్యదర్శినీ అయిన మదాం వాడియాని వీరు కోరారు.

ఆంస్టర్ డాం కాంగ్రెస్ లో ఇండియా తరఫున డా॥ హిం కో రాణి, మద్రాసు థియోసాఫికల్ సొసయిటీ గ్రంథాలయ డైరెక్టరు అలన్ డేనియల్ గార్లు పాల్గొన్నారు.

రెండో ప్రణాళికలో టెలివిజన్

కేస్కార్ సూచన

శ్రీనగర్, జూలై 1 : రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రథమ దశలో, ఇండియాలో ఒక ప్రయోగాత్మక టెలివిజన్ యూనిట్ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని సమాచార, బ్రాడ్ కాస్టింగ్ శాఖల మంత్రి డా॥ బి. వి. కేస్కార్ ఇవాళ విలేఖరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో అన్నారు.

ఇది అమిత వ్యయంతో క్రయాల విషయంలో ఆలిండియా రేడియో అనుసరిస్తున్న విధానం సర్వత్రా ఆమోదం పొందినదని ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

మదనపల్లెలో భూదానం

మదనపల్లి, జూన్ 29: ఈ పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున నిన్న సాయంత్రం పంచాయతీబోర్డు ఆవరణములో శ్రీ టి. జి. గుప్తాగారు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ఆంధ్ర రాష్ట్ర భూదానయజ్ఞ సంచాలకులు, శ్రీ యర్నేని సుబ్రహ్మణ్యంగారు, భూదానయజ్ఞమును గురించి ఉపన్యసించారు. మహాత్మ గాంధీ గారి అహింసామార్గమున శ్రీ వినోబాభావే గారు, జరుపుతున్నారనియూ, యిందు మూలకముగా దీనప్రజల అసంతృప్తి నిర్మూలనుచేసి శాంతి నెలకొల్పవచ్చునని అన్నారు.

అనంతరము, నూరి రాధాకృష్ణయ్యగారు, 5 ఎకరముల భూమిన్నీ, టి. గోపాలకృష్ణయ్యగారు 5 ఎకరముల భూమిని భూదానయజ్ఞమునకు దానము చేయుటగున వెల్లడించిరి.

సి. దాస్‌గారి వందనములతో సభ ముగిసింది.

శ్రీ మతి శివలెంక భ్రమరాంబగారి లింగైక్యం

మద్రాసు, జూలై 1: దేశోద్ధారక శ్రీ॥ [illegible] కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి సోదరియు, శ్రీ శ్రీ॥ శ్రీ॥ శ్రీ శివలెంక శివబ్రహ్మంగారి పత్ని మాతృశ్రీ భ్రమరాంబ గారు నిన్న సాయంత్రం [illegible] లింగైక్య [illegible]

[illegible]

[illegible] శివలెంక శంభుప్రసాద్ గారు ద్వితీయ పుత్రులు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తు

కొల్లేరు భూముల కౌలు నిబంధనల్లో కొత్త షరతు

ఆంధ్రప్రభుత్వ పరిశీలన

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

కర్నూలు, జూలై 1: కొల్లేరు ప్రాంతంలోని భూముల సంపిణీ న్యాయంగా జరగలేదని కొందరు కౌలుదార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినందున ఆభూముల కౌలు నిబంధనలలో కొత్తగా ఒక షరతుచేర్చి వాటిని కౌలుదార్ల నుంచి స్వాధీనం చేసుకొనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రజారోగ్య అభివృద్ధి ప్రణాళికలు

హైద్రాబాద్ ప్రభుత్వం కేంద్రానికి సమర్పణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైద్రాబాదు, జూన్ 30: మొత్తం 9.9 లక్షల రూపాయలు, ఏటా 6.5 లక్షల రూపాయలు ఖర్చు కాగలిగిన ఏనిమిది ప్రజారోగ్య అభివృద్ధి ప్రణాళికలను హైద్రాబాదు ప్రభుత్వం భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖకు ఆమోదానికి, యీ ఏడాదిలో అమలుపరచటానికి పంపింది.

గ్రామీణ ప్రాంతాలలో మొత్తం దాదాపు 59 వేల రూపాయలూ, ఏటా 51 వేలు రూపాయలు ఖర్చు చేయవలసిన నూడురూరాల సంరక్షణ కేంద్రాలను స్థాపించటానికీ, క్షయ రోగ నివారణ ప్రణాళికకు 1.7 లక్షలు ఏటానూ, 44 వేలు రూపాయలు ఒకే సారి ఖర్చు చేయటానికీ, బోదనివారణ ...

స్త్రీలకు వృత్తి విద్యాలయం

జులై 2-న ఏలూరులో ప్రారంభం

ఏలూరు, జూను 30: ప. గోదావరి జిల్లా మహిళాసంఘంవారి ఆధ్వర్యాన జిల్లా కాంగ్రెసు భవనంలో, శ్రీమతి ...గారి అధ్యక్షతను ... జరిగింది.

నర్సాపురం ట్రైనింగ్ స్కూలు ఫలితాలు

96 గురికి 4 గురు ఉత్తీర్ణులు

గాంధీజీ చరిత


ఐసెన్‌హోవర్‌కు బహుమానం

కమ్యూనిస్టుపార్టీ తాత్కాలిక కార్యదర్శి

కమోడోర్ కటారీ

నర్సాపురం మోటారు కార్మిక యూనియన్

సమాజ వికాసకృషి కార్యకర్తలు



ఆంధ్రప్రభుత్వ ... (ప్రకాశం) ...

శ్రీ కొర్రపాటి పట్టాభి రామయ్యగారి విడుదల

ప్రపంచ బ్యాంకు సిఫార్సులు

జాతీయఋణంపట్ల వర్తకుల కర్తవ్యం

ఆంధ్ర హిందీ సంఘటన సభ్యులు

అణుకేంద్ర రహస్యాన్ని వెల్లడించే కొత్త పరిశోధన

సిడ్నీలో భారతీయ విద్యార్థి ప్రతిభ

సిడ్నీ, జూన్ 30: పరమాణు కేంద్రంలో ఉండే ద్రవ్యాన్ని ఏదికలిసి పట్టి ఉంచుతున్నదో తెలుసుకునేందుకు ఉపయోగపడే ఒక అపూర్వమైన వైజ్ఞానిక అంశాన్ని సిడ్నీ యూనివర్సిటీ పరిశోధక బృందంలో పని చేస్తున్న ఒక భారతీయుడు కనిపెట్టినట్లు ఆ యూనివర్సిటీ అణుశాస్త్రశాఖాధిపతి ప్రొ॥ హారీ మెస్సెల్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ పరిశోధనవల్ల పరమాణు కేంద్రంలో ఒక కొత్తరకం కణం ఉన్నదనో, లేక ఇప్పటికి తెలిసిఉన్న కణాలు కొత్తపద్ధతిలో శిథిలమయిపోతవనో ...

ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసులు కొన్ని అనంతపురంలో పెట్టాలని కౌన్సిల్ అభ్యర్థన

అనంతపురం, జూన్ 30: అనంతపురములో గృహవసతి కావలసినంత లభ్యమగుట గాన ఆంధ్ర రాష్ట్రమునకు సంబంధించిన ఈ క్రింది ఆఫీసులు అనంతపురమునకు మార్చవలెనని ప్రభుత్వమును కోరుతూ స్థానిక మునిసిపల్ కౌన్సిలు 26 వ తేదీ సాయంకాలము ...

మార్కెట్ల విచారణ సంఘ ఆగమనం

పాపర్రు కాల్వయినుండి పడిన వ్యక్తి మరణం

విశాఖ తాలూకా గీత పనివారల కార్యాచరణ సంఘం

కంభంతాలూకా రాజకీయ బాధితుల సభ


సింహళ ప్రభుత్వ సన్నాహాలు

విదేశాలకు సహాయం

రిపబ్లికన్ల ఓటమి

వాషింగ్‌టన్, జూన్ 30: విదేశాలకు అమెరికా సహాయ కార్యక్రమాన్ని ఆమోదించవలసి వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధుల సభలో రిపబ్లికన్ మితవాదసభ్యులు, ఆ సహాయాన్ని పరాస్తం చేయిద్దామని ప్రయత్నించారు గాని, అది వారి సాధ్యం కాలేదు. అమెరికా ప్రజా ప్రతినిధుల సభ 51 ఓట్ల తేడాతో ఈ యాసు ఇచ్చే సహాయాన్ని ఆమోదించింది. ఇండియా సహాయానికి అనుకూలంగా 125 ఓట్లున్నూ, ప్రతికూలంగా 74 ఓట్లున్నూ వచ్చాయి.

అస్తమయము



శ్రీ ఎల్లి కోటారెడ్డిగారు

నామిని

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు-ఆంధ్ర స్టేటు

పనియొక్క పేరు: నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకాలో ఉప్పువాగుకు, అక్కడ లగంపేట డాము కట్టుట.

విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీయరు గారి ఆఫీసులో 1954 సం॥ జూలై నెల 20 తేదీన సాయంకాలం 4 సం॥లవరకుపైన ఉదహరింపబడిన పనికి సీల్డు టెండర్లు తీసికొనబడును. మిగతా వివరములు సూపరింటెండింగు ఇంజనీయరుగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

టెండరు ధరావతు రుసుము రు. 20,000
అదనపు హామీ రుసుము రు. 20,000

టెండరు డాక్యుమెంట్లకు గాను దరఖాస్తు తేదీ 10-7-54.

జి. ఎ. నరసింహారావు,
సూపరింటెండింగు యింజనీయరు,
విజయవాడ సర్కిలు.

కావలెను

ప్రకటన

ప్రకటన

'ఐక్యకర్ణాటకం వద్దు'

మైసూరులో శాసన సభ్యుల సంతకాల తంతు

మైసూరు, జూన్ 29: మైసూరు రాష్ట్రాన్ని ఐక్యకర్ణాటక ప్రాంతంలో చేర్చకుండా యిప్పుడున్నట్లే వుంచినప్పుడే, అభివృద్ధికి అనుకూలమని చిన్న విన్నపం శాసనసభ్యుల సంతకాల సేకరణ జరుగుతూ వుందని తెలుస్తోంది. ఇప్పటికే సుమారు 30, 40 మంది సంతకాలు చేశారట.

బళ్ళారిని మైసూరుకు చేర్చుకొన్నందుకే యిప్పటికే మైసూరుకు ఖర్చులు అధిక మైపోయినాయనీ యిక ఐక్యకర్ణాటకంలో చేరితే మైసూరు పురోగమించదనీ వారి అభిప్రాయమట.

భాషాప్రాంతీ పునర్నిర్మాణంలో భాష ఒక్కటే ముఖ్యమైన అంశంగా గైకొనకూడదనీ, మైసూరులో అనాదిగా అనేక భాషలవారు సమరసభావంతో పెరుగుతున్నారనీ, వారు భాషలపై పునర్నిర్మాణం కావాలనడం లేదనీ ప్రాంతములు చిన్నవిగా వుంటే పరిపాలనకు అనుకూలమనీ తెలియజేస్తారట.

మైసూరు శాసనసభలోని 12 మంది హరిజన సభ్యులు మైసూరును ఇప్పటిలాగే ఉండనివ్వాలని కోరుతూ సంతకాలు చేశారు.

నిజలింగప్పగారి ఆగమనం

కేంద్రరోడ్ ట్రాఫిక్ బోర్డు

కడపలో నెలకొల్పాలని విజ్ఞప్తి

కరాచీకి సోవియట్ సైనిక ప్రతినిధి

ప్రసాదం పెట్టి మోసం చేసిన వైనం

సింహళానికి ప్రయాణానుమతులు

జారీచేసే విధానం: భారత ప్రభుత్వ ఉత్తరువు

తిరువేంద్రం, జూన్ 29: సిలోనుకు ప్రయాణం చేసేవారికి వీసా పత్రాలు జారీచేసే అధికారం జూలై 1 నుంచి రాష్ట్రప్రభుత్వాల నుంచి ఉపసంహరించబడుతున్నదనీ, ఇటుపై ఇండియాలో ఉన్న సిలోన్ ప్రభుత్వ ప్రతినిధులే ఈ వీసాలు జారీ చేస్తారని ఇండియా ప్రభుత్వం తిరువాన్కూరు కొచ్చి...

కోరాపుట్టి జిల్లాలోని బస్సురూట్లు

ఒరిస్సా ప్రభుత్వపరం

ఉప్పరపల్లె గ్రామంలో చోరీ

సొత్తుతో సహా 4 గురి అరెస్టు

ప్రభుత్వం, కాంగ్రెస్ వాదుల సహకారం

పార్లమెంటు సభ్యుల అభ్యర్థన

హైద్రాబాదు, జూన్ 29: హైద్రాబాదు ప్రభుత్వం, ప్రదేశ కాంగ్రెసు సంఘం మధ్యా, ప్రభుత్వం, రాష్ట్రం నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల మధ్య పూర్తి సహకారం, సహాయాలకు మార్గాలను రూపొందించాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి బి. రామకృష్ణారావుగారికీ, ప్రదేశ కాంగ్రెసు...

ముస్లిం బిడ్డ పెంపకం

సికిండ్రాబాద్ రైల్వే కోర్టులో వింత సంఘటన

నాన్‌గెజెటెడ్ సివిల్ అధికారుల నివేదిక

ధాన్యాల ధరలు

కర్నూలు ప్రకటనపట్ల రంగా హర్షం

గుబేర్‌కు రక్షణ తొలగింపు

చైనానుంచి అమెరికన్ల విడుదల

స్థానిక సంస్థల ఎన్నికలు

కాంగ్రెసు వాదులకు మెహతా హెచ్చరిక

హైద్రాబాద్, జూన్ 30: గ్రామ పంచాయితీలకు వినా, మునిసిపల్ కౌన్సిల్, జిల్లా బోర్డు, ఇతర స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రదేశ కాంగ్రెసు పార్లమెంటరీ ఉపసంఘం యొక్క ప్రాతిపదికమైన అనుమతి లేకుండా కాంగ్రెసు వాదు లెవ్వరూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చెయ్యరాదనే నిబంధన...

విద్యారణ్యస్వామి చెరువు

ప్రజాళికకు ప్రభుత్వ సమ్మతి

సాహిత్య సభ

వెనుకబడిన వారిపట్ల ప్రభుత్వం శ్రద్ధ

శ్రీ దేవీసింగ్ చౌహాన్ హెచ్చరిక

హైదరాబాదు, జూన్ 28: భారత దేశంలో వర్గవిభేదాలు తొలగినవాడే ప్రజాస్వామ్యము, శాంతి నెలకొల్పబడతాయి అని హైదరాబాదు వాజీమంత్రి శ్రీ దేవీసింగ్ చౌహాను చెప్పారు.

శ్రీ చౌహాన్ వెనుకబడిన జాతుల విద్యార్థుల సదస్సును ప్రారంభిస్తూ ఈ ప్రకటన చేశారు. శ్రీ కె. లక్ష్మీనారాయణ...

వేరుసెనగకు ఎగుమతి సౌకర్యాలు

రాయలసీమ ప్రజాపరిషత్తు విజ్ఞప్తి

చీపురుపల్లి తాలూకా వ్యవసాయ యాపసరాలు

"సమగ్రాంధ్రమే తెలంగాణా ప్రజల ఏకైక వాంఛ"

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ ఏకగ్రీవ నిర్ణయం

ఖమ్మం, జూన్ 27: "హైద్రాబాదు ప్రదేశ కాంగ్రెసు లోగడ చేసిన తీర్మాన స్వరూపంలో వ్యక్తపరచిన సమగ్రాంధ్రరాష్ట్ర నిర్మాణమే తెలంగాణా ప్రజల ఏకైకవాంఛ" అని ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావుగారి అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

"భారతదేశంలో పరిపాలనా సౌకర్యార్థమై భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచటం భారతీయుల చిరకాల వాంఛ. భాషాప్రయుక్త రాష్ట్రాలను, భారతీయుల ఐక్యతను భంగపరచు ఉద్దేశములో బ్రిటిషువారు విచ్ఛిన్నపరచారు. అందుచే స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారత ప్రభుత్వం...

భారతదేశానికి ఎంతో శ్రేయోదాయకం. మూడున్నర కోట్ల ఆంధ్రులసమస్య విషయంలో 21 మంది తెలంగాణా కాంగ్రెసు ప్రతినిధులు వెల్లడించిన భావాలు సరైనవి కావు. ఇది ఆంధ్ర సమస్యయే కాదు. భారతదేశ సమస్య కూడాను.

భారతదేశంలో చిన్నరాష్ట్రాలకు బదులు పెద్దపెద్దరాష్ట్రాలు వుండటం పరిపాలనాదృష్టికి నిర్వహం కాగలదు. చిన్నచిన్న రాష్ట్రాల పరిపాలనకు యొక్క వ్యయం చేసే బదులు పెద్ద రాష్ట్రాలు యేర్పాటుచేసి పరిపాలనా సౌష్ఠవాన్ని కలిగించి నిర్మాణయుతంగా ప్రజలు పురోభివృద్ధిచెందుటకు అవకాశాన్ని సృష్టించటం అవసరం.

హైద్రాబాదు ప్రదేశ కాంగ్రెస్ లోగడ చేసిన తీర్మానం స్వరూపంలో వ్యక్తపరచిన సమగ్రాంధ్రరాష్ట్ర...

"విశాలాంధ్రనే కోరండి"

ఒరిస్సా ఆంధ్రప్రముఖుడు శ్రీ సన్యాసిరాజు అభ్యర్థన

రాష్ట్రవార్తలు

తొర్రేడు

రాజమండ్రి తాలూకా తొర్రేడులో, శ్రీ మద్దుకూరి గోపాలరావుగారి అధ్యక్షతన నడుపబడుతున్న "శ్రీ కౌశిక్యానంద విద్యాలయం"లో, విద్యాలయ వ్యవస్థాపకులు శ్రీ [illegible] గారి అధ్యక్షతన జూన్ 26వ తేదీన జరిగిన విద్యార్థుల సమావేశంలో, పంపాటి సూర్యప్రకాశరావుగారు "విద్యాలయ విద్యార్థినేత"గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

చిత్తూరు

చిత్తూరుమండల బ్రాహ్మణ గురుకులాశ్రమ వేదపాఠశాలకమిటీ ఆధ్వర్యమున జూన్ 27వ తేదీ సాయంత్రం శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో శ్రీ అప్పన్న భాగవతులుగారి శ్రీ రుక్మిణీకల్యాణం, కథాకాలక్షేపం జరిగింది.

అనకాపల్లి

ఈనెల 27న తుమ్మపాల పంచదార ఫ్యాక్టరీ కార్మికుల యూనియన్ వార్షిక సభ, స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీ గోవిందరావుగారి అధ్యక్షతన జరుపబడింది. పార్లమెంటు సభ్యుడు తిలక్, పరవాడ ఎం. ఎల్. ఎ. యం. వీరభద్రంగారలు కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను గురించి మాట్లాడారు.

బల్సుపూడి

ఈనెల 20 తేదీన యీ గ్రామంలో భీమవరం శివారు యనమదుర్రు మురుగు కాల్వ కట్టమీద శ్రీ బొట్టా శ్రీరామమూర్తి యీతచెట్లు కల్లుగీత గీయుచుండగా పోలీసువారు వచ్చి సత్యాగ్రహిని అరెస్టు చేశారు.

ధవళేశ్వరం

ఈ గ్రామంలో జూన్ 23న గ్రామదేవత ముత్యాలమ్మ జాతర జరిగినది. జీవకారుణ్య సంఘంవారి కృషి ఫలితంగా గ్రామస్తులు జాతరలో జంతుబలులు జీవహింసలు చేయక సాత్విక పూజలు చేశారు.

రాజమండ్రి

సహకారోద్యమంలో, వైద్యసంఘములలో, రాజకీయరంగంలో పేరొందిన రాజమండ్రి పురప్రముఖులు కీ॥ శే॥ డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారి వర్ధంతి నిన్న సాయంత్రము శ్రీ విక్రమహాలులో శ్రీమతి తోలేటి శేషమ్మగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ చింతపెంట రమణకవి, శ్రీ బుద్దవరపు సూర్యనారాయణమూర్తి, శ్రీ పందిరి సత్యనారాయణగార్లు డాక్టరు గురుమూర్తి వివిధరంగాలలో చేసిన ఘనమయిన ప్రజాసేవ సుగ్గడిస్తూ పద్యాలు వ్రాసి చదివారు. డాక్టరు గరికిపాటి రాజారావు "శ్రీకాకుళంజిల్లా క్షామ పరిస్థితులలో భారత వైద్యమండలి ఆంధ్రశాఖ [illegible]తులుగా వుండి, వైద్యుల సమీకరించి, శిబిరాలు ఏర్పరచి," డాక్టరు గురుమూర్తిగారు చేసిన ప్రజాసేవను ప్రశంసించి వారు ఆదర్శవైద్యులని పొగిడారు. శ్రీ కొల్లూరి సూర్యప్రకాశరావు, శ్రీ మల్లెంపూడి అప్పారావు ప్రభృతులిందు పాల్గొన్నారు. డాక్టరు గురుమూర్తిగారి ధర్మపత్ని కీ॥ శే॥ త్యాగమాంబ వర్ధంతికూడ యిందులోనే జరుపబడింది. పలువురు వక్తలు వారి త్యాగజీవితమును ప్రస్తుతించారు. రామేశ అప్పలరాజు బృందనాటకా ప్రదర్శనతో సభముగిసింది. (స్వ. వి.)

భీమవరం

మోటారు పనివారల సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ కె. సత్యనారాయణగారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. జనాబ్ మహమ్మద్ షా హెచ్ గారు అధ్యక్షుడుగా శ్రీ వి. కేశవరావ్ గారు ఉపాధ్యక్షుడుగా వి. హెచ్. వీరరాఘవులుగారు ప్రధాన కార్యదర్శిగా కె. మునలయ్యగారు సహాయ కార్యదర్శిగా, కె. సూర్యనారాయణ, ఎ. రామచంద్రరాజు, జె. మునలయ్య, పి. పి. డేనియల్, డి శెట్టయ్య, టి. వెంకటరత్నం, జి. వరహాలరాజు, ఎస్. అప్పలస్వామి, జి. [illegible] రావ్‌గారలు సభ్యులుగా 25 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికయింది. సైకిలుపై టికెట్లు, ప్రావిడెంట్ ఫండు ఇచ్చే పద్ధతిని అమలుజరపవలసిందిగానూ, బస్సులలో పనిచేసే వారికి బోనసులు ఇవ్వవలసిందిగానూ బస్సు యజమానులను అభ్యర్థించుచూ తీర్మానించారు.

విజయవాడ

విజయవాడ సామారంగం చౌకులో జూన్ 25వ తేదీ సాయంకాలం శ్రీ పొట్టి శ్రీరాములుగారి శిలావిగ్రహమును శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు. విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ప్రతిష్ఠించారు. సభాధ్యక్షులు శ్రీ [illegible] సత్యనారాయణగారు. విగ్రహం చెక్కిన శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారికి, విరాళం [illegible] శ్రీ [illegible] సూర్యనారాయణ శ్రేష్ఠిగారికి అభివందనములు చెప్పారు. సభకు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు యింకా పలువురు కాంగ్రెసు నాయకులు విచ్చేసి కార్యక్రమము జయప్రదం చేసినారు.

రేపల్లె

[illegible] 16వ తారీఖున [illegible] నుంచి [illegible] మంది బీదలకు అన్నదానము జరిగినది.

కరెన్సీనోట్ల ముద్రణ

నర్సాపురంలో 8 మంది అరెస్టు

నర్సాపురం, జూన్ 30: డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, నర్సాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు మొన్న 8 మందిని అరెస్టుచేశారు.

ఈ 8 మందిని స్థానిక సబ్ మేజిస్ట్రేటువద్ద హాజరు పరచగా జామీను నిరాకరింపబడింది. అరెస్టయిన యీ ముఠా, కొందరి దగ్గరికివెళ్ళి, రెట్టరెట్టి కరెన్సీనోట్లు అచ్చువేసి యిస్తామని మోసంచేసి ఎబ్బెట్టీసుకొని తిరువాత విదోవిధంగా నెపరగొట్టి పంపించారని నేరారోపణం.

నందికొండ ప్రాజెక్టు

ఆర్థికమంత్రికి విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 26: కృష్ణానదిపై 590 అడుగుల ఎత్తున నందికొండ ఆనకట్టను నిర్మించి విశాలాంధ్ర ప్రకేంద్ర ప్రాంతమైన ఆంధ్రరాష్ట్రంలోని గుంటూరు, నెల్లూరు, కృష్ణాజిల్లాలకూ—హైద్రాబాదులోని నల్లగొండ, వరంగల్, ఖమ్మం మెట్టు జిల్లాలకూ నీటిసరఫరా సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సప్లయి సౌకర్యాలు కలిగించవలసిందిగానూ, ఈ ప్రాజెక్టును తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్పించవలసిందిగానూ అభ్యర్థించుచూ శాసనసభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆర్థికమంత్రి శ్రీ చింతామణి ద్వారకనాథ్ దేశముఖ్‌గారికి ఒక విజ్ఞప్తి సమర్పించారు.

ఆలూరు

సమగ్రాభివృద్ధి కార్యక్రమం, 1951వ సం॥ నుండి ఆలూరు తాలూకాలోని 7 గ్రామములలో అమలులో నున్నది. ప్రభుత్వమువారు 700 ఆవులకుగాను 8 ఆంబోతులను పెంచుతున్నారు. నేటివరకు 520 ఆవులను దాటించారు. 200 దూడలు పుట్టినవి. రాయలసీమలో కెల్లా ఆలూరే ప్రప్రథమకేంద్రము.

సమగ్రాభివృద్ధి కార్యక్రమంక్రింద వున్న ఆలూరు, హతి బెళగల్లు, అగ్రహారం, మరువళ్ళి ఆరికెర, హుళేబీడు, తుంబళబీడు గ్రామములలో పుట్టిన ప్రతి ఆవుదూడకు, సంవత్సరమునకు రు. 120/- ప్రకారం, రెండుసంవత్సరములవరకు దూడలపోషణకై, ప్రభుత్వమువారు, వుచితగ్రాంటు నిస్తున్నారు.

నూజవీడు

ఈనెల 24వ తేదీ రాత్రి 8 గం॥ కు శ్రీ దేశముఖుదంపతులు తిరువూరు చేనేత ట్రయినింగు కళాశాలను చూడడానికి వెళ్లుతూ పురజనుల కోరికపై నూజవీడులోని, నేతాజీ చౌకులో కొద్దిసేపు ఆగిరి. స్థానిక నాయకులు శ్రీ దేశముఖ్ దంపతులను పుష్పమాలాలంకృతులచేసిరి. కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ వారి సతీమణి దుర్గాబాయి దేశముఖ్ ప్రజలను అభినందించిరి. అనంతరం దేశముఖ్ దంపతులు తిరువూరునకు బయలుదేరిరి.

జంపడ్యూరు

ఆంధ్రాయూనియన్, బర్మాషెల్లు వారి ఆధ్వర్యమున సంపూర్ణ మహాభారత హరికథా కాలక్షేపము శ్రీ మారిశెట్టి సత్యనారాయణదాసుగారిచే గత 45 దినములనుండి గానింపబడినది. కథాసంపూర్ణమున, సుమారు 150 మంది వికలాంగులకు అన్నప్రదానము గావించారు. బర్మాషెల్లు ఆంధ్రుల సౌజన్యమున వసూలైన విరాళములు మొత్తం రూ॥లు 365/- యూనియన్ అధ్యక్షులు శ్రీ కేసరి నారాయణరావుగారు దాసుగారికి బహూకరించి గౌరవించారు.

పాలకొండ

పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ యం. అనుసుద్దీన్ గారు తహస్సీల్దారు, పాలకొండ వ్యవసాయం డిమాన్‌స్ట్రేటరుతో కలసి, రాజాపేట గ్రామం వెళ్లారు. అక్కడ జరిగిన రైతుసభలో పంటలపోటీ స్కీము గురించి వివరించారు. వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటరుగారు జపాన్ పద్ధతి వరి పండించే విధం నిదర్శన పూర్వకంగా చూపించారు.

గుంటూరు

శ్రీ త్యాగబ్రహ్మగాన సభవారి [illegible] జూన్ 26 తేదీ సాయంత్రం [illegible] నెల్లూరు ఇంపీరియల్ బ్యాంకి ఏజంటు శ్రీ పి. యల్. నారాయణరావుగారి కుమార్తె పి. వి. సుబ్బలక్ష్మిగారు సంగీత కచ్చేరీ చేశారు. శ్రీ చదలవాడ సుబ్బయ్య ఫిడేలు, శ్రీ [illegible] మృదంగంలోనూ సహకరించారు.

గానసభ కార్యదర్శులలో నొకరైన వింజమూరి శ్రీనివాసాచారిగారు కుమారి సుబ్బలక్ష్మిగారి గానకళా ప్రాశస్త్యాన్ని, ప్రక్కవాద్యకుల ప్రావీణ్యతనూ అభినందించారు.

గానసభ వారు కుమారి సుబ్బలక్ష్మి [illegible] డి. నారాయణస్వామిగారు సభవారి తరఫున సుబ్బలక్ష్మిగారికి బహుమానమును ఇచ్చారు.

మద్యనిషేధ సమస్య

శాసన సభ్యుని విమర్శ

విజయవాడ, జూన్ 29: శాసన సభ్యుడూ, ఆంధ్రరాష్ట్ర గీతపనివారల సంఘ కార్యవర్గ సభ్యుడూ అయిన గౌతు లచ్చన్నగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"మద్యనిషేధం విషయంలో అన్ని రాష్ట్రాలకు వర్తించే విధానాన్ని రూపొందించడానికి గాను ఆ సమస్య గురించి నివేదికలు పంపించవలసిందిగా ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది కనుక రామమూర్తి కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరంలేదని ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు కర్నూలులో అన్నట్లు పత్రికలలో వార్తలు వెలువడినవి. ప్లానింగ్ కమిషన్ నివేదికను పంపించమన్నదనే కారణంతో రామమూర్తి కమిటీ నివేదికపై శాసనసభ చేసిన తీర్మానాన్ని తోసిరాజనడానికి సంజీవరెడ్డిగారు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రాలకు సంబంధించిన విషయాలలో ప్లానింగ్ కమిషన్ కుగాని కేంద్ర ప్రభుత్వానికిగాని సంబంధంలేదు. మద్యనిషేధం రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలలో ఒకటి. తమకు సంబంధించిన విషయాలపై శాసనాలు చేసి అమలు జరిపే స్వాతంత్ర్యం రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికీ ఉన్నది. పైగా సంజీవరెడ్డిగారి ప్రకటనలలో పరస్పర విరుద్ధాంశాలున్నవి. ఒక చెంప రామమూర్తి కమిటీవారి సిఫార్సులు ప్రభుత్వ మద్యనిషేధ విధానానికి విరుద్ధంగా లేవని ఆయన అంటున్నారు. మరొక చెంప రామమూర్తి కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం లేదనీ, ఆనివేదికను గురించి శాసన సభ చేసిన తీర్మానం కేవలంసిఫార్సువంటిదేననీ ఆయన అంటున్నారు. పైగా ఈనివేదిక గురించివచ్చేనెలలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందంటున్నారు. ఫిబ్రవరి 27 తే ఈ నివేదిక తమకు రాగా, మే 27 తే ఈ సమస్య శాసనసభపరిశీలనకు రాగా, ఈనివేదికను పరిశీలించడానికి ప్రభుత్వానికివ్యవధి లేకపోయినదనడం సమంజసంకాదు. వీటన్నింటినీ బట్టి ఆంధ్ర ప్రభుత్వానికి మద్యనిషేధ సమస్యపై ఖచ్చితమైన నిర్ణయం లేదని తెలుస్తున్నది. మద్యనిషేధవిధానంలో లోపాలున్నవని సంజీవరెడ్డిగారు అంగీకరిస్తూ ఆ విధానంవల్ల గ్రామాలకు మంచిజరిగినట్లు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. గత అయిదేండ్లుగా ప్రజలు ఇట్టి వాదనలు చాలా విన్నారు. మద్రాసు రాష్ట్రంలో మంత్రులుగా వుండగా శ్రీ సంజీవరెడ్డి ఆయన సహచరులూ మద్యనిషేధ విధానంలోని లోపాలను తొలగించడానికి ప్రయత్నించి విఫలులయారు. రామమూర్తి కమిటీ నివేదికపై శాసనసభచేసిన నిర్ణయాన్ని ఆంధ్ర ప్రభుత్వం అమలు జరపాలి. లేదా శ్రీయుతులు ప్రకాశంపంతులు, సంజీవరెడ్డిగారలూ వారి సహచరులూ మంత్రివర్గంనుంచి వైదొలగాలి. మరొక విజ్ఞప్తి. నిర్ణయాలేమీ లేకుండా ఏదో కట్టుకథ చెప్పే పద్ధతిని ఇక ముందు నిగ్రహిస్తాము."

కల్లుగీత ఖైదీలను విడుదల చేయాలి

శ్రీ నడింపల్లి నరసింహారావుగారి అభ్యర్థన

గుంటూరు, జూన్ 30. శ్రీ నడింపల్లి నరసింహారావు ఎం. ఎల్. ఎ. గారిలా వ్రాస్తున్నారు:

మాజీ కల్లుగీత పనివారలు, ఏదో విధంగా తమకు జీవనోపాధి కల్పించండని ఆందోళన చేస్తున్నారు. గీత వృత్తి పోయినందున ప్రత్యామ్నాయ వృత్తి కల్పిస్తామని ప్రభుత్వంగూడా వాగ్దానం చేసేయున్నది. మాజీ గీతపనివారలకు బంజరుభూములు ప్రత్యేకిస్తామని అనేక పర్యాయములు ప్రభుత్వం చెప్పింది. కాని యింతవరకూ అలాంటిదేమీ జరుగలేదు. మద్యనిషేధసమస్యను కూలంకషంగా విచారించుటకు ప్రభుత్వం నియమించిన రామమూర్తి కమిటీ యొక్క సిఫార్సులను ప్రభుత్వం అమలుజరపాలని, ఆంధ్ర అసెంబ్లీ తీర్మానం చేసియున్నప్పటికీ, ఆ తీర్మానానుసారంగా జరుగవలసిన పనేమీ యింతవరకూ జరుగలేదు. పైపెచ్చు తిండికోసం సత్యాగ్రహం చేస్తున్న గీతపనివారలను జైళ్లలో బంధించి, తిండి పెడుతున్నారు. రాష్ట్రానికంతటికీ ఉన్నత న్యాయస్థానమైన హైకోర్టు ప్రారంభోత్సవ సందర్భంలో, ఆత్మపారిశుద్ధ్య చర్యగా, ప్రభుత్వం, గీత ఖైదీలందరిని రేపటిదినే విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేస్తున్నాను."

విశాఖ ప్రేమసమాజం గవర్నరు సందర్శనం

విశాఖపట్నం, జూన్ 26: నిన్న సాయంత్రం ఆంధ్రగవర్నరు శ్రీ సి. యం. త్రివేది శ్రీమతులు కుసుమ త్రివేది, ఊర్మిళా త్రివేదిగార్ల సమేతంగా ప్రేమ సమాజానికి విచ్చేసి వృద్ధనివాసాలయం, [illegible] ఉన్న వివిధ శాఖలను శ్రద్ధతో పరిశీలించారు. సాయంకాలం ప్రార్థనలో కూడ పాల్గొన్నారు. (స్వ. వి.)

వంశధార ప్రాజెక్టు

సత్వరనిర్మాణానికి విజ్ఞప్తి

గుణుపురం, జూన్ 28: వంశధారా ప్రాజెక్టును నిపుణుల అభిప్రాయం ప్రకారం అటుగొట్టవద్దగాని లేక ఇటు మదనాపురంవద్దగాని నిర్మించవలసినఅవసరం వివరించుచూ విశాలాంధ్ర మహాసభ ఒరిస్సా పరిష్కారసంఘం సభ్యుడు శ్రీ ప్రహరాజు సన్యాసిరాజుగారు ఆంధ్రప్రభుత్వానికి ఒకవిజ్ఞప్తి సమర్పించారు. అందులో ఇలావున్నది:—

"వంశధార ప్రాజెక్టు నిర్మాణంవల్ల శ్రీకాకుళంజిల్లా అన్నివిధాలా అభివృద్ధి చెందగలదు. అయితే ఈప్రాజెక్టు నిర్మాణస్థలంగురించి ఇన్ని రాజకీయ వాదోపవాదాలు పొటమరించటం శోచనీయం. మదనాపురం, గొట్టలు యీ ప్రాజెక్టు నిర్మాణానికి తగిన స్థలాలు. సింగిడివద్ద నదిలోయ వెడల్పు ఎక్కువకావడంవల్ల రిజర్వాయరు నిర్మాణానికి అనుకూలంగాలేదు.

"పైగా ఇంకొకవిషయం ఏమిటంటే ఒరిస్సాప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘానికి సమర్పించిన నివేదికలో యీ సింగిడి ప్రాంతం కూడా తమకురావాలని ఒరిస్సా ప్రభుత్వం అంటున్నది. యీ సమస్యపై ఫజులాలీ కమిషన్ వారి నిర్ణయం వచ్చేవరకూ ఆంధ్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపడానికి కారణం లేకపోయినట్లయితే మాచ్‌ఖండ్ ప్రాజెక్టులాగానే ఒరిస్సాఆంధ్రప్రభుత్వాలు కలిసి కోరాపుట్టిజిల్లాలో వంశధారానది పుడుతున్న చోట యీ రిజర్వాయరునిర్మిస్తే బాగుంటుంది. ఇట్టిఏర్పాటు చాలా బాగుంటుంది. ఎందుచేతనంటే ఇక్కడ ప్రాజెక్టునిర్మించితే కేవలం అడవి ప్రదేశంమాత్రమే మునిగిపోతుంది. కార్మికులు చవుకగా దొరుకుతారు. కోరాపుట్టి, గంజాం, శ్రీకాకుళం జిల్లాలుమూడూ ఈ ప్రాజెక్టువల్ల సాగుకాగలవు.

"1872 లో రండాల్ అనే క్రైస్తవ మతప్రచారకుడు కోరాపుట్ విజన్నీ ప్రాంతంనుంచి బంగాళాఖాతంవరకూ నౌకలువెళ్ళడానికి వినియోగపడే కాలవను త్రవ్వడానికి ప్రణాళికనొకదాన్ని తయారుచేశాడు.

"ఇప్పటి పరిస్థితులనుబట్టి వంశధార రిజర్వాయరు స్కీమును కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వదిలివేసి ఆంధ్ర ప్రభుత్వం వంశధారానదికి ఒకటి రెండు రెగ్యులేటర్లు నిర్మించవచ్చు. 1947 లో డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతన టెక్కలిలో జరిగిన నిపుణుల సమావేశంలో వంశధారా నదికి రెగ్యులేటరును నిర్మించే పథకాన్ని ఆమోదించారు.

"కనుక గొట్టవద్దనో లేక సింగిడి, మదనాపురంల వద్దనో రెగ్యులేటరులు నిర్మించి ఒరిస్సాప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని వంశధారా ప్రాజెక్టును నిర్మించేపథకాన్ని ఆమోదించవలసిందిగా భారతప్రభుత్వాన్ని అభ్యర్థించమని ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

ఆంధ్రరాష్ట్ర వాణిజ్య విద్యాసంస్థల మహాసభ

విజయవాడ, జూన్ 29: ఆంధ్రరాష్ట్ర వాణిజ్య విద్యాసంస్థల, అభిమానుల మహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కె. ఎస్. మూర్తిగారిలా వ్రాస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర వాణిజ్య విద్యాసంస్థల సంఘస్థాపనకు కావలసిన ఏర్పాటులు చురుకుగ సాగుతున్నవి. త్వరలో విజయవాడలో ఆంధ్రదేశమందున్న వాణిజ్యవిద్యాసంస్థల ప్రతినిధులున్నూ విద్యాభిమానులయొక్క మహాసభ జరుగుటకు ఆహ్వాన సంఘమువారు తగు యత్నములు చేస్తున్నారు. అయితే ఆంధ్రదేశమున ఉన్న వాణిజ్య విద్యాసంస్థలున్నూ, ఆయా విద్యాసంస్థలలో వాణిజ్య విద్యాబోధకులయొక్క చిరునామాలు తెలియక కొంత కష్టముగ యున్నది. ఆ మహాసభలో నున్నూ, అసోసియేషనులోనున్నూ పాల్గొనదలచినవారు ఆహ్వాన సంఘము అఫీసు 21/83 అరండల్‌పేట, విజయవాడ వారి చిరునామాలను తెలుపవలసినదిగా కోరుతున్నాము. సభకు వచ్చువారికి భోజనవసతులు ఏర్పాటు కల్పింపబడును. అభిమానులందరు తగు విరాళములలో ఆహ్వాన సంఘమువారికి సహాయపడి సభ జయప్రదముగ జరుగునట్లు చూడగోరుచున్నారు.

టైపు, షార్టుహాండు పరీక్షలకు దరఖాస్తులు

ఆంధ్ర ప్రభుత్వ పరీక్షలశాఖ ప్రకటన

మద్రాసు, జూన్ 28. ఆంధ్రప్రభుత్వం 1954 అక్టోబరులో జరిపే టైపురైటింగు, షార్టుహాండు (ఇంగ్లీసు, తెలుగు) పరీక్షలకు దరఖాస్తులు పంపుటకు, రుసుములు చెల్లించుటకు తుది గడువు ఆగష్టు 11-వ తేదీయనీ, ఒక రూపాయి పినాల్టీతో ఆగష్టు 25వ తేదీ వరకువనూ దరఖాస్తులు పంపవచ్చుననీ, [illegible] ప్రకటించినట్లు ఆంధ్ర ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

హైద్రాబాద్‌లోని ప్రభుత్వ బంజరు భూముల పట్టాలు

వెన్వెంటనే మంజూరు చెయ్యాలని ప్రభుత్వ ఉత్తర్వు

హైద్రాబాదు, జూన్ 30: వివిధ తరగతులకు చెందిన ప్రభుత్వం బంజరు భూములనుఅనుమతితో, లేదాలేకుండా నైనా ఎవరి స్వాధీనంలోఉంటే వారికి వెన్వెంటనే "పట్టాలు" మంజూరు చెయ్యమని అందరు కలెక్టర్లకు హైద్రాబాదు ప్రభుత్వం ఉత్తర్వుచేసింది.

అందరి కలెక్టర్లకు రెవిన్యూశాఖ ఒక ఉత్తర్వుపంపుతూ అటువంటి వ్యక్తులనువెళ్లగొట్టటం, కొన్ని సమయాలలో భూమిశిస్తుకన్నా పదింతలు మేరకు పినాల్టీలు విధింపువంటి ప్రసక్తిలేదని పేర్కొన్నారు.

ఇదివరకే విధించిన పినాల్టీల వసూలును, ఆగస్టుఆఖరువరకూ ఆపుచేయాలని ఆదేశించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి మల్లప్ప కొల్లూరుగారి విజ్ఞాపనపైన ప్రభుత్వం ఈనిర్ణయాన్ని తీసుకున్నదని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

పట్టాలులేకుండా రెండేళ్ళకుపైగా భూములను ఆక్రమించుకొని ఉన్న వ్యక్తుల విషయంలో పినాల్టీలు ఆగస్టువరకూ ఆపుచేయాలనీ, ఉచితమని తోచినవారి విషయంలో పట్టాలుఇచ్చే ఏర్పాటు చెయ్యమనీ రెవిన్యూశాఖ ఉత్తర్వు జారీచేసిందని మా విలేఖరి తెలియజేస్తున్నాడు.

బొలారంలో మాజీసైనికుల నూలు కేంద్రం

హైద్రాబాదు, జూన్ 28: ఇండియా మాజీ సైనికుల అసోసియేషనువారు బొలారంలో స్థాపించిన నూలు వడుకు కేంద్రమును నిన్న శ్రీ దిగంబరరావు బిందూ ప్రారంభించారు. యీ కేంద్ర స్థాపనతో సుమారు 300 మంది కుటుంబీకులకు జీవనోపాధి కలిగింది. ప్రభుత్వం యీ కేంద్రానికి రాట్నాలు, ప్రత్తి ఉచితంగా సప్లయి చేస్తుంది. నూలు వడకటం నేర్పుటకు సదుపాయాలన్నీ ప్రభుత్వమే కల్పిస్తుంది. యీ కేంద్రంలో వడికిన నూలును ప్రభుత్వమే కొంటుంది. ఈ ప్రాంతంలో యిలాటి కేంద్రాలు ఆరు ప్రారంభింప బడగలవు.

సైనికులుగా పొందిన క్రమశిక్షణ తమకు యిప్పుడు ఆసరాకు వచ్చినదనీ, యీ కేంద్ర వుపయోగాలనుబట్టి మిగతా కేంద్రాలస్థాపన జరుగుతుందనీ శ్రీ బిందూ తమ ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

ఈ స్కీమును త్వరితగతిని ఆమోదించి, కేంద్రాన్ని ప్రారంభించినందుకు మంత్రిగారి వుదార స్వభావాన్ని శ్లాఘించారు. అసోసియేషను కార్యదర్శి అత్యల్పమైన పెట్టుబడితో అధిక సంఖ్యాకులకు జీవనోపాధిని కల్పించుటకు అసోసియేషను కొన్ని పథకాలను తయారుచేసిందనీ, అందులో ముఖ్యమైనది బస్సు సర్వీసులను నడిపించుట, రోడ్డు రవాణా శాఖవారి బస్సులు నడవని మార్గాలపైన తమకు అనుమతి యిస్తామని అధికార్లు అసోసియేషనుకు వాగ్దానమిచ్చారు అని కార్యదర్శి వెల్లడించారు.

నిర్ణీత గడువులో జీతాలు చెల్లించనందుకు దావా

హైదరాబాదు, జూన్ 28: జీతాల చట్టము లోని 5 (1) వ సెక్షను ప్రకారం పనివారికి ఏప్రిలు మాసములో ఆరవ తేదీలోగా జీతాలు యివ్వలేదనే నేరము క్రింద, హైదరాబాదు ప్రభుత్వ కార్మిక శాఖవారు, తాజ్ గ్లాసువర్క్సు మేనేజరు, డైరెక్టరు అయిన శ్రీ ఎస్. ఆర్. కెంటిమీద, మునిసిపుకోర్టులో దావా వేశారు.

జూలై 9వ తేదీన కోర్టులో హాజరు కావలసినదని నిర్దేశిస్తూ, హైదరాబాదు (పశ్చిమం) మేజిస్ట్రేటు శ్రీ ఎస్. పి. రామారావు శ్రీ కెంటికి సమనులు పంపించారు.

హత్యా నేరారోపణ: ముద్దాయిల విడుదల

హైద్రాబాదు, జూన్ 29: హత్యా నేరారోపణ మీద విచారించబడి కమ్యూనిస్టులని చెప్పబడే టి. గోపయ్య, కె. రాములులను హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు మనోహర ప్రసాద్, ఏ. శ్రీనివాసాచారి గారలు సంశయ ప్రయోజనాన్ని కలుగజేస్తూ వదిలివేశారు.

హైద్రాబాద్ ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, జూన్ 28. వయోజన విద్యా ఇన్‌స్పెక్టరుగానున్న శ్రీ డి. ఎల్. అనంతరావు చేనేత అండ్ సోషల్ ఎద్యుకేషను స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడ్డారు.

[illegible] డిప్యూటీ డెవలప్‌మెంటు ఆఫీసరుగా నియమింపబడ్డారు.

పాలకొల్లు మున్సిపల్ మిడిల్ స్కూలు

నూతన భవన ప్రారంభోత్సవము

పాలకొల్లు, జూన్ 29: ఈనెల 25 తేదీ ఉదయం ఇక్కడి మిడిల్ స్కూలు నూతన భవన ప్రారంభోత్సవము వేదోక్తంగా జరుపబడినది. పాలకొల్లు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ పోలిశెట్టి సంకట సుబ్బారావుగారు భవన ప్రవేశోత్సవము జరిపారు. అల్పాహారవిందు జరిగిన పిదప ఛైర్మన్ గారి అధిపత్యమున సభ ఏర్పాటుచేయబడినది. మున్సిపల్ కమీషనర్ శ్రీ సి. వి. సుబ్బయ్య చౌదరిగారు సభా ప్రారంభము చేశారు. ప్రధానోపాధ్యాయులగు నండుల బుచ్చి రామయ్యగారు నివేదిక సమర్పించారు. సాయంత్రము సుమారు 400 బీదప్రజలకు అన్నప్రదానము జరుపబడినది. సహాయపడిన దాతలకు, కౌన్సిల్ వారికి ఛైర్మన్ గారికి, కమీషనర్ గారికి ఉపాధ్యాయవర్గం తమ కృతజ్ఞతను వెల్లడించారు.

సూర్యాపేటలో బస్సు స్టాండు ప్రారంభోత్సవము

సూర్యాపేట, జూన్ 25: స్థానిక నగర సంఘ అధ్వర్యాన నిర్మింపబడిన బస్సుస్టాండు ప్రారంభోత్సవము శ్రీ టి. లక్ష్మారెడ్డిగారి అధ్యక్షతన నిన్న జరిగింది. ఈ బస్సుస్టాండు పురపాలక ప్రతినిధుల ప్రథమ విజయంగా తెల్పుతూ ఇట్టి సత్కార్యానికి తోడ్పడ్డ స్థానిక దాతలకు మరియు ముఖ్యంగా స్థలం వసతి, విరాళములు దయచేయించిన స్థానిక క్లబ్బు పాలకవర్గం వారికి, ఉచితంగా స్వంత ఖర్చులో నిర్మించి సిద్ధం చేసిన శ్రీ వెంపటి బుచ్చయ్యగారికి, శ్రీ శ్రీనివాసస్వామి గారు కృతజ్ఞతలర్పించారు. ఈ సందర్భములో స్థానిక తహశీల్దారు శ్రీ జి. నారాయణరావు శ్రీ అనంత రామయ్య శ్రీ ధర్మభిక్షం గారలు ప్రసంగించారు.

డిప్యూటీ కలెక్టరుగారు తమ అంత్యోపన్యాసంలో ఆర్. టి. శాఖవారిలో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి తప్పక ఈ స్టాండు నిర్వహణ ఖర్చు లేకాక ఇంకా కొంత ఆదాయమునకు సమ్మతించునట్లు ప్రయత్నిస్తానని వాగ్దానం చేసినారు.

విచ్చేసిన అధికార్లకు, మునిసిపల్ సభ్యులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు. (స్వ. వి.)

తెలంగాణా పెరిక జనసంఘ సమావేశం

వరంగల్లు, జూన్ 28. తెలంగాణా "పెరిక జనసంఘ" సర్వసభ్యసమావేశము శ్రీ నల్లపు పిచ్చయ్యగారి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జరిగినది.

తమ తరగతికి చెందినవారు వివిధ రంగములలో నెట్లు వెనుకబడియున్నారో వివరించుచు వారి సాంఘిక జీవనము ఉన్నతపరచుటకు అందరు ఐక్యంగావాలని, శ్రీ తులాబంధుల నాగేశ్వరరావు, శ్రీ పాపయ్య, శ్రీ యం. యాదగిరిగార్లు ఉపన్యసించినారు.

సెప్టెంబర్ మాసంలో "అఖిలభారత పెరికజన మహాసభలు, "హైద్రాబాద్ రాష్ట్ర పెరికజన మహాసభలు జరుపుటకు ఏకగ్రీవంగా ఆమోదింపబడి, ఈ క్రిందివారితో నొక ఆహ్వానసంఘము ఏర్పాటు చేయబడినది.

డా॥ బి. వీరభద్రరావు (అధ్యక్షులు), నల్లపు పిచ్చయ్య (ఉపాధ్యక్షులు), మాదస యాదగిరి (కార్యదర్శి) బొల్లగొడ్డు అచ్చారు (సం. కార్యదర్శి), జిడిమల్లయ్య, గోపు అప్పయ్య, నలినల మల్లయ్య (కోశాధికారులు), శ్రీయుతులు వీరెడి మల్లి, గోరె వెంకటయ్య, లక్కర్తు ఆగయ్య, అర్వం కొమురయ్య, బుద్దెకొమురయ్య, సంగని మల్లయ్య, బల్లి లక్ష్మీనారాయణ, బి. కొమురయ్య, ఎస్. రాజయ్య, బి. సమ్మయ్య, అచ్చ మల్లయ్య, డి. రాజమల్లుగార్లు సభ్యులు. స్వ. వి.

వెనుక బడిన తరగతుల సంఘం

ఆంధ్రలో కార్యక్రమం

కర్నూలు, జూన్ 30: సాంఘికంగానూ, విద్యావిషయకంగానూ, వెనుకబడిన తరగతుల స్థితిగతుల పరిశీలనకు భారత ప్రభుత్వం నియమించిన సంఘంవారు ఆగస్టు 2వ తేదీన ఆంధ్రకువచ్చి అయిదురోజులు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ వేళ ఆంధ్రప్రభుత్వం ఈ విషయంగురించి చేసిన ప్రకటనలో ఇలా వున్నది:

"వెనుకబడిన తరగతుల సంఘం వారు ఆంధ్రలో అయిదున్నరరోజులుంటారు. వారికి విజ్ఞప్తులు సమర్పించదలచినవారు వెంటనే వారికి పంపించాలి. ఏమైనా ఢిల్లీలోని, మెన్నింగ్ రోడ్ 2వ భవనంలోని ఆ సంఘంవారి కార్యాలయానికి విజ్ఞప్తులు జూలై ఆయిదవ తేదీలోగా చేరాలి. తమ విచారణ షెడ్యూల్డు తరగతులూ, షెడ్యూల్డు జాతులూవినా మిగతా వెనుకబడిన తరగతులకు మాత్రమే పరిమితమయిందని ఆ సంఘంవారు స్పష్టీకరించారు. అయితే షెడ్యూల్డు తరగతులూ షెడ్యూల్డు జాతుల ప్రస్తుత జాబితాను సవరించవలసిన అవసరం వున్నదా అనే విషయం పరిశీలించే దృష్టితో వారి విజ్ఞప్తులనుకూడా ఆ సంఘంవారు స్వీకరిస్తారు.

చిత్తూరు సహకారబ్యాంకు సర్వసభ్య సమావేశం

చిత్తూరు, జూన్ 26: చిత్తూరు పట్టణ సహకారబ్యాంకు సర్వసభ్య సమావేశం బ్యాంకు అధ్యక్షులు శ్రీ గురవప్ప నాయుడుగారి అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగింది. 1952-53 సంవత్సరం పరిపాలనా నివేదిక, ఆడిట్ సర్టిఫికేట్, 1953-54, 54-55 సంవత్సరాల బడ్జెటుఅంచనాలను సభలో పరిశీలించి ఆమోదించారు.

పీనల్ వడ్డీపద్ధతిని రద్దుచెయ్యాలనీ, బంగారునగలమీద కూడా అప్పులు ఇవ్వాలనీ గాదిరాజు రామమూర్తిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని, యేకగ్రీవంగా ఆమోదించారు.

హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవం


ప్రోత్సాహ మివ్వాలని విజ్ఞప్తి


విజయవాడ, జూన్ 28: ఈనెల 20-వ తేదీ సాయంకాలం గాంధీనగరంలోని హిందూ హైస్కూలులో 1954 ఫిబ్రవరి హిందీపరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రమాణపత్ర వితరణోత్సవం జరిగింది. స్థానిక హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు శ్రీ [illegible] సత్తి భావనారాయణశ్రేష్ఠిగారు అధ్యక్షతవహించి, ప్రమాణపత్రాలు పంచిపెట్టారు. హిందీని సర్వవిధముల ప్రోత్సహించవలెనని అధ్యక్షులు తమ ప్రసంగంలో ఉద్బోధించారు. తరువాత శ్రీ దశిక సూర్యప్రకాశరావుగారు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వంవారు హిందీకి చేయవలసినంత సహాయముకాని, ప్రోత్సాహముకాని చేయుచుండుటలేదని, హిందీని సర్వవిధముల ప్రోత్సహించుట వారికర్తవ్యమని, హిందీని చదువువారికి సర్కారు ఉద్యోగాలలో వేతనాభివృద్ధి కల్గచేసి, ఇతర విధముల గౌరవింపదగునని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ దుగ్గిరాల రామకృష్ణయ్యగారు మాట్లాడుతూ, హిందీకి ప్రోత్సాహము కల్గవలెనన్న దానికి అర్థసంబంధముగా అధికృత ఏర్పడవలెనని అన్నారు.

అన్ని భాషలకు తల్లిభాష సంస్కృతం. హిందీలో సంస్కృత పదాలు అనేకం ఉన్నవి. దక్షిణదేశములోని భాషలన్నింటికి కూడా సంస్కృతమే తల్లి. కాబట్టి హిందీని నేర్చుకొనడం సులభం అని బలరామకృష్ణయ్యగారన్నారు. శాసన సభ్యులుగానుండి గోరువారు మన పిల్లలకోసం వచ్చినపుడు హిందీకి ప్రోత్సాహం కల్గించెదమని అభయం పుచ్చుకొని మరీపిట్లు వేయవలెనని హెచ్చరించారు.


రాత్రి 7 గం॥లకు సభ సమాప్తమైనది.








యానాంలో ప్రజాప్రభుత్వ స్థాపన సందర్భంలో ప్రజామంత్రులు ప్రమాణ స్వీకారం చేయ సిద్ధంగా వున్నప్పటి ఫోటో.




శ్రీ దేశముఖ్ దంపతులను గుంటూరులో డాక్టరు వీరయ్యచౌదరిగారు సన్మానించినప్పటి దృశ్యం. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు బెజవాడ గోపాలరెడ్డిగారుకూడా ఉన్నారు.



యానాంలో నూతన ప్రజాప్రభుత్వ స్థాపనానంతరం పోలీసు పారేడ్ పరిశీలనానంతరం అడ్మినిస్ట్రేటర్ ఆర్. పడాలగారు వేదికవద్దకు నడుస్తున్నప్పటి దృశ్యం.



శ్రీ దేశముఖ్ జూన్ 26 వ తేదీన గుంటూరులో వాణిజ్యమండలి భవనానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మద్ది సుదర్శనంగారు స్వాగతపత్రం చదివినప్పటి దృశ్యం.



యానాంలో జూన్ 27 వ తేదీన ప్రజాప్రభుత్వం ఏర్పాటు సందర్భంలో ప్రధానన్యాయమూర్తి భారతజాతీయపతాకవందనోత్సవంజరిపినప్పటి దృశ్యం

వనమహోత్సవ కృషికి అఖిలభారత బహుమానం

ఉత్తర మలబార్ గ్రామానికి జవహర్ షీల్డు


కోళికోడ్, జూలై 1: యీ సం॥ 8 వేల మొక్కలను నాటి, అందులో 80 వంతుల్ని బతికించి కాపాడుతున్నందుకు ఉత్తర మలబార్ జిల్లాలోని వరాయం అనే గ్రామానికి అలిండియా, జవహర్ షీల్డును భారతప్రభుత్వం బహూకరించింది. జాతీయ వృక్షప్రతిష్ఠా కార్యక్రమానికై భారత ప్రభుత్వం దీనిని ఏర్పాటుచేసింది. ఇది ఒక రోలింగ్ బండ.

జస్టిస్ సత్యనారాయణరావుగారు శ్రీకిక్కడ ఏర్పాటయిన ఉత్సవంలో గ్రామ అధికారి బాలగోపాల్ నంబియార్ కు యీ బహుమతిని అందజేశారు.

జిల్లా పంటలపోటీలలో ఎకరానికి 8207 పౌన్ల ధాన్యాన్ని పండించినందుకు నైనాడు ప్రాంతీయుడు అచ్యుతన్ నాయరుకు ఒక మెడల్ బహూకరించబడ్డది.

మద్రాసుజిల్లా కేంద్ర గ్రంథాలయం

మద్రాసు, జూలై 1: మద్రాసు జిల్లా కేంద్ర గ్రంథాలయం ప్రారంభోత్సవం 88/3 మాంట్ రోడ్డులో మద్రాసు ఆరోగ్యమంత్రి సి. సుబ్రహ్మణ్యంగారిచే జూలై 3 వ తేదీ రాత్రి 7 గంటలకు జరుపుతారు.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St., Madras.

భారతయువకులుమూడు భాషలు నేర్చుకోవాలి

మహబూబ్ నగర్ జిల్లా హిందీ సమ్మేళనసభలో మంత్రి మేల్కోటే ఉద్బోధ

జడచర్ల, జూన్ 29: మొదట మాతృభాష, తరువాత దేశభాష, ఆ తరువాత ప్రపంచ భాషను నేర్చుకోవడం అవసరమనీ, నేటి యువకులు ఈ మూడు భాషల ప్రాముఖ్యమును ఎంత త్వరగా గుర్తిస్తే మన భాషా సమస్య అంత త్వరగా పరిష్కార మవుతుందనీ హైద్రాబాద్ రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి డాక్టరు మేల్కోటే గారు మహబూబ్ నగర్ జిల్లా హిందీ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ యిక్కడ ఉద్బోధించారు.

మహబూబునగరంజిల్లా హిందీ ప్రచార సమ్మేళనం మొన్న 26, 27 తేదీలలో స్టేషన్ జడచర్లలో సాయిబాబా టాకీసులో జయప్రదంగా జరిగింది. సమ్మేళనానికి సర్వోదయ నాయకులు శ్రీ రామకిషన్ ధూత్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ ప్రేమీ మండలుల ప్రతినిధులు, ప్రముఖ నాయకులు రచయితలు సభకు విచ్చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ గిరిధరలాల్ డాగా సభికులకు స్వాగతం చెప్పారు. హైద్రాబాదు హిందీ ప్రచార సంఘం కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారు జిల్లా సమ్మేళనముల ఆవశ్యకతను తెలియజేస్తూ మొదట జిల్లా సమ్మేళనం ఖమ్మంలో జరిగిందనీ, ఇది రెండవ సమ్మేళనమనీ అన్నారు. మహబూబునగరం జిల్లాలో హిందీ ప్రచార కార్యక్రమాలను వివరిస్తూ శ్రీ సురభి శేషశర్మగారు నివేదిక చదివారు. జడచర్ల హిందీ ప్రేమీ మండలి కార్యదర్శి శ్రీ కొత్తి కేశవులు (జడచర్ల మునిసిపల్ కమిటీ అధ్యక్షులు) గారు మండలి నివేదిక చదివారు. శ్రీ ఉప్పుటూరి రాఘవాచార్యులుగారు సభల సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనమును వివరిస్తూ మాట్లాడారు. హైద్రాబాదు ప్రభుత్వ రెవిన్యూ ఉపమంత్రి శ్రీ పల్లెర్ల హనుమంతరావుగారు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం సల్పారు.

హైద్రాబాదు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి డాక్టరు మేల్కోటే సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ మొదట మాతృభాష, తరువాత దేశభాష, ఆ తరువాత ప్రపంచభాషను నేర్చుకోవడం అవసరమనీ, నేటి యువకులు ఈ మూడు భాషల ప్రాముఖ్యమును ఎంత త్వరగా గుర్తిస్తే మన భాషా సమస్య అంత త్వరగా పరిష్కారమవుతుందనీ అన్నారు. అధ్యక్షులు శ్రీరామకిషన్ ధూత్ తమ అధ్యక్షోపన్యాసంలో గాంధీజీ ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమాలలో దక్షిణభారత హిందీ ప్రచారసభ ఒకటనీ, ఈ సభ కృషివల్లనే హిందీ సామరస్య విధానాలలో దేశ వ్యాప్తం చెంది, ప్రాంతీయభాషలకూ దేశభాషలకూ సత్సంబంధాలు ఏర్పడగలవని తాము తలిస్తున్నామని తెలియజేశారు. రాత్రి పంచభాషా కవిసమ్మేళనం జరిగింది. హిందీ, తెలుగు, మరాటీ, కన్నడం, ఉర్దూ భాషల కవులు తమ రచనలను వినిపించారు.

మర్నాడు ఉదయం సాహిత్య సమ్మేళనం జరిగింది. హైద్రాబాదు ప్రభుత్వ అర్వశాఖ డైరెక్టరు, చరిత్ర పరిశోధకులునగు డా. శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షత వహించారు. తెలంగాణా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ కాళోజీ నారాయణరావుగారు తమ ప్రారంభోపన్యాసంలో షేక్స్పియర్, ఇలియట్ మున్నగు ఆంగ్ల సాహిత్యకులను గూర్చి మన మెరుగుదుము గాని, మన పరిసరాలలోని కర్నాట మహారాష్ట్ర కవుల్ని గూర్చి మనకేమీ తెలియదనీ, ఇది మన అలక్ష్యానికి నిదర్శనమనీ అన్నారు. పాతదైనా, కొత్తదైనా సాహిత్యంలో ఉండవలసిన విశిష్టతను జాలించే అది తప్పక ఇతరులకు అనుభూతిని కలిగించబడలదనీ, ఒక భాషలో మనకు పరిచయం లేనంత మాత్రాన ఆ భాషలో సాహిత్యం లేదనుకోవడంగానీ, దాన్ని హేళన చేయడంగాని తగదనీ అన్నారు. డాక్టర్ ఆర్. యం. జోషీ గారు మహారాష్ట్ర సాహిత్య వివిధ దశలను తెలియజేస్తూ ఆంగ్ల సాహిత్యప్రభావం మహారాష్ట్రంపై పడిందనీ ముఖ్యంగా ఆంగ్ల కాల్పనికోద్యమ ప్రభావం మహారాష్ట్ర సాహిత్యంలో అతి స్పష్టంగా కనుపిస్తున్నదనీ తెలియజేశారు. శ్రీ రాఘవేంద్రాచార్య ఇటగీ ఆధునిక కన్నడ సాహిత్యాన్ని గూర్చి, హిందీ సాహిత్యాన్ని గూర్చి శ్రీ ఆర్. కృష్ణమూర్తి, ఉర్దూ సాహిత్యాన్ని గూర్చి శ్రీ కాళోజీ, తెలుగు సాహిత్యాన్ని గూర్చి శ్రీ దాశరథి గారలు ప్రసంగించారు. సభికుల కోరికపై శ్రీ దాశరథిగారు "కపోతసందేశం" అను తమ ఖండకావ్యమును చదివి సభాసదుల రంజింపచేశారు. శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి కృతజ్ఞతలు చెప్పారు.

సాయంత్రం తెలంగాణా రచయితలసంఘం మహబూబునగరం శాఖ అధ్యక్షులైన లలితకళా సమ్మేళనం ఏర్పాటు చేయబడింది. డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షత వహించారు. రచయితలసంఘం సహాయ కార్యదర్శి శ్రీ డి. రామలింగం గారు లలితకళా సమ్మేళనమునుగూర్చి పరిచయ వాక్యములు చెప్పారు. శ్రీ ముందా రామిరెడ్డిగారు మహబూబు నగరం శాఖనివేదిక చదివారు. సంగీత విద్వాంసులు శ్రీ నోరి నాగభూషణం గారు సంగీతకళనుగూర్చి క్లుప్తంగా ఉపన్యసించి వయొలిన్ వాయిద్యంతో సభికుల సుశ్రూతలూగింపజేశారు. శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారు నాటక కళనుగూర్చి ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీనివాసాచారిగారు భారతీయ నాట్య సంప్రదాయములనుగూర్చి ప్రసంగిస్తూ హైందవ దేవాలయాలపై కన్పించే నృత్యమూర్తులవల్ల భారతీయ నాట్య సంప్రదాయములు వ్యక్తమవుతున్నాయనీ, పాశ్చాత్య సంప్రదాయంలో ఆడ మగ అంతా నాట్యం చేస్తారనీ, భారతీయ సంప్రదాయంలో అట్లాకాక వ్యక్తిగతమైనా సమిష్టిగతమైనా కొందరే నాట్యం చేయాలనీ పాశ్చాత్యుల నాట్యానికి ఇంద్రియ సంబంధమైన తృప్తి పరాకాష్ఠఅయితే భారతీయ సంప్రదాయంలో ఆత్మ సంబంధమయిన తృప్తి పతాకస్థాయి అనీ అన్నారు. శ్రీ బ్రహ్మచారిగారు తమ పద్యములను చదివారు. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డిగారు సంఘ కార్యక్రమాలను వివరించి, శ్రీ వానమామలై వరదాచార్య సహాయనిధికి సాహిత్యాభిమానులంతా ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మహబూబునగరం శాఖాధ్యక్షులు శ్రీ గంగాపురం హనుమచ్ఛర్మ కృతజ్ఞతాభివందనా లర్పించారు. రాత్రి సికింద్రాబాదు నవ్యకళా సమితివారిచే "ప్రగతి" అను నాటకం ప్రదర్శింపబడింది.

మహబూబు నగరం జిల్లా హిందీ ప్రచారసంఘం క్రిందివారితో ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ కె. సిద్దలింగప్ప, ఉపాధ్యక్షులు: శ్రీ యు తులు కొత్తి కేశవులు, జగన్మోహనరెడ్డి, కార్యదర్శులు: సురభి శేషశర్మ, లింగవరపు శ్రీనివాసరావు, సహాయకార్యదర్శి: బి. రంగయ్య, సభ్యులు: పల్లెర్ల హనుమంతరావు, పాగా పుల్లారెడ్డి యం. యల్. ఎ. యం. రామిరెడ్డి యం. యల్. ఎ. పరిగె లక్ష్మీకాంతరావు, చెరువు రామారావు, రంగారావు, కె. రామారావు, ఏగూరిచిన్నప్ప, సత్తూరు రంగయ్య, మఠం వీరభద్రయ్య, కె. రామచంద్రారెడ్డి, భగవాన్ రెడ్డి గారలు.

మదనపల్లి డివిజన్ లారీ యజమానుల నిరసన

మదనపల్లి, జూన్ 30: ఆంధ్ర, మదరాసు ప్రభుత్వాలు రెండూ పన్ను విధిస్తున్నందున అసమ్మతి సూచకంగా మదనపల్లి డివిజన్ లోని లారీలన్నింటిని రేపు నిలిపివేయడానికి లారీల యజమానులు నిశ్చయించారు. ఈ యజమానుల సంఘంవారు ఒక ప్రయాణంలో ఒకే దఫా పన్ను విధించాలని కోరుతూ ఆంధ్ర రవాణాశాఖ కమీషనరుకు ఒక విజ్ఞాపన సమర్పించారు.

మద్రాసు ప్రభుత్వానికి చెల్లించవలసిన త్రైమాసిన సుంకం చెల్లించకుండా ఉండేందుకు 60 మంది లారీ యజమానులు నిశ్చయించుకొన్నారు.

క్రీడారంగం

వింబుల్డన్ ఫైనల్స్ కు రోజ్వాల్, డ్రాబ్నీ

ట్రాబర్ట్, పాటీల ఓటమి

లండన్, జూన్ 30: ఇక్కడ నేడు వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలలో ఆస్ట్రేలియన్ కుర్రవాడు కెన్ రోజ్వాల్ చాంపియన్ అవుతాడని భావించబడ్డ అమెరికా నంబర్ వన్ ఆంటోనీ ట్రాబర్ట్ ను ఓడించి ఫైనల్స్ లో ప్రవేశించాడు. (8-6, 6-3, 4-6, 6-1, 6-1) రెండవ సెమీఫైనల్స్ లో ఈజిప్టు ప్రతినిధీ, చిరకాలంనుంచీ వింబుల్డన్ పోటీదారూ అయిన జరోస్లావ్ డ్రాబ్నీ అమెరికా ప్రతినిధిఅయిన, బడ్జ్ పాటీని ఓడించాడు (6-2, 6-4, 4-6, 9-7).

పోటీలు తొలిఘట్టంలో అట్టే గొప్ప ఆటను ప్రదర్శించకుండా ఉన్న రోజ్వాల్ యీవేళ అత్యద్భుతంగా ఆడాడు. బలమయిన సర్వీసూ, ఓవర్ హెడ్ ఆట, నెట్ దగ్గర ఆటల్లో సామర్థ్యమూగల ట్రాబర్ట్ గెలుస్తాడని అంతా అనుకున్నారు. కాని రోజ్వాల్ ఏమీ తొణక్కుండా వచ్చిన బంతి నల్లా ఎత్తుతూ, క్రాస్ కోర్ట్ షాట్ లను కొడుతూ, గెలుపు సాధించాడు. ముఖ్యంగా రోజ్వాల్ ఆటలో, లాభం లేదని కనిపించిన బంతుల్నికూడా ఎత్తటమేకాక, దానితో పాటుపాయింట్లను సంపాదించటమన్నది ప్రేక్షకులు ఎంతో ప్రశంసించారు.

10 సం॥ల నుంచీ వింబుల్డన్ పోటీలలో పాల్గొంటూ 4 సార్లు సెమీఫైనల్సుకూ, 2 సార్లు ఫైనల్సుకూవచ్చిన డ్రాబ్నీ ఈతడవ ఫైనల్సుకురావటం ఎంతో ఉచితంగా ఉన్నది. డ్రాబ్నీ 1949 లోనూ, 1952 లోనూ రన్నర్ అప్ గా వచ్చిఉన్నాడు.

డబుల్స్

డబుల్స్ లో నిన్న రోజ్, హార్ట్విగ్ (ఆస్ట్రేలియా) దక్షిణాఫ్రికా ప్రతిథులు సెగాల్, విలియమ్స్ లను ఓడించి సెమీఫైనల్సులో ప్రవేశించారు. వీళ్లు ఈతడవ డబుల్స్ చాంపియన్ షిప్ ని సాధిస్తారని భావించబడుతున్నది. వీళ్లు సెమీఫైనల్సులో అమెరికన్ ప్రతినిధులయిన మలాయ్, పాటీలతో పోటీ చేయవలసివుంటుంది.

రెండవ సెమీఫైనల్సులో ట్రాబర్టు, సైక్సాస్ లో గత సంవత్సరం చాంపియన్ లయిన హోడ్, రుజ్వాల్ లతో పోటీ చేస్తారు.

ప్రపంచ ఫుట్ బాల్ కప్ ఫైనల్స్

బేసిల్, జూన్ 30: నేడు జర్మనీ ఆస్ట్రియాను 6 గోలుల తేడాతో ఓడించి (6-1) ప్రపంచ ఫుట్ బాల్ కప్ ఫైనల్సులో ప్రవేశించింది.

ఒలింపిక్ చాంపియన్ హంగరీ గత సంవత్సరం ప్రపంచకప్ చాంపియన్ అయినయురుగ్వేను 2 గోలుల తేడాతో (4-2) ఓడించి ఫైనల్సులో ప్రవేశించింది.

భారత సాయుధబలాల ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలు ఈ ఏడు మద్రాసులో జరుపబడతవి.

రేడియో

శనివారం, జూలై 3

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 మద్రాస్ నివలె 8 ఆంగ్ల వా.

మ॥ 1 నివలె 1-30 ఎవలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా.

సా॥ 4 వనితా వాణి 5-30 ఎన్. అణ్ణామలైనాయకర్ 6 ఉభయకుశలోపరి 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 కల్పలత 8 ఎన్. అణ్ణామలై నాయకర్ 8-30 నాత్రసం గీతం 9 ఆంగ్ల వా. 9-15 రాగప్రసారము (వ) 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం-నివృత్తి బుకాహారనుమాయక్, కారచర ఖాన్-సారంగి (ఢిల్లీ నిలే) 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7-0 తెలుగున వా॥ 7-15 తమిళ వా॥ 7-30 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8-0 ఆంగ్ల వా॥

మ॥ 1-0 మహిళామండలి 1-30 (రి) 1-40 హిందీ వా॥ 1-50 (రి) 2 తమిళ వా॥ 2-10 బి వలె 2-15 ఆర్. నారాయణస్వామి 2-45 (రి)

సా॥ 4-0 బి వలె 5-30 ఆర్. కృష్ణమూర్తిఅయ్యర్ (వ) 6-0 ఆంగ్ల వా॥ 6-15 ప్రాంతీయ వా॥ (త) 6-25 అనంతలక్ష్మీనాగరాజన్ 7-0 పెరియపురాణకథ 7-15 తమిళ వా॥ 7-30 ప్రసంగం (త) 7-45 వీణ 8-0 సంధ్యాగానం 8-15 ఆర్. నారాయణస్వామి 9-0 ఆంగ్ల వా॥ 9-15 గౌరీకుప్పుస్వామి 10-0 పాశ్చాత్యసంగీతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగున వా. 7-15 ఉదయగానం 7-30 బాలానందం 8 ఎ వలె.

మ॥ 1 (రి) 1-30 గీతమాలిక 1-40 (రి) 1-50 తెలుగున వా. 2 క్లారినెట్ 2-15 పిల్లలకు (త)

సా॥ 4 పిల్లలకు (ఆం) 4-30 పాశ్చాత్య సంగీతం 5-30 ఎ వలె 6-15 ప్రాంతీయ వా. 6-25 మోహనరంగ టి. నార్యకుమారి 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగున వా. 7-15 గ్రామ కార్యక్రమం 7-30 హేళన కొన్ని ముఖ సత్యరాజా పూర్వదేశ యాత్ర (వీరేశలింగం)—ప్రసంగం 7-45 ఎ. వలె 8 తమిళనాటిక 9 ఆంగ్లమున వా. 9-15 ప్రసంగం (ఆం) 9-30 నేషనల్ ప్రోగ్రాం 11 ప్రసార సమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగున వా. 7-15 సి. సుందరమ్మ 7-45 గీత 8 ఆంగ్లమున వా. 8-15 హిందీ వా. 8-30 మార్కస్ మాథ్యూస్ - గీత్ 8-45 ఘజల్.

మ॥ 12-30 జలతరంగ్. 12-50 మరాటీ వా. 1 జయలక్ష్మీనారాయణ (రి) 1-50 తెలుగు వా.

సా॥ 5-30 సి. రామకృష్ణశర్మ-గీతావళి. 5-45 సి. ఎస్. హరిశ్చంద్రరావు-అష్టపదులు 6 కన్నడ కార్యక్రమం 6-30 సెమ్మంగుడి శ్రీనివాసఅయ్యర్ 6-40 స్థానిక ప్రకటనలు. 6-45 గీతావళి, సి. రామకృష్ణశర్మ. 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ. 7-45 కన్నడ వా. 8 ప్రసంగం 8-15 ఠుమ్రీ 8-30 గీత్ 8-45 ఘజల్ 9 ఆంగ్ల వా. 9-15 ఉర్దూ వా. 9-30 నేషనల్ ప్రోగ్రాం 11 ప్రసారసమాప్తి.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 1:

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సెల్యులాయిడ్ తో సహా రు. 57-14-0

పెట్లా బంగారం తులం	రు.	86-12-0
మూష బంగారు	రు.	85-8-0
సీమవెండి తులం100కి రెడి	రు.	155-8-0
చిల్లర ధర	రు.	1-10-0

వేరుశనగ

(531 పౌ॥ 1-8 ఎక్స్ ప్రెస్ గిడ్డంగులు మెషీన్-సెల్యులాయిడ్ తో సహా) రు. 138-142-0-0

వేరుశనగనూనె ఎక్స్ మిల్లర్ బిలో 3% (500పౌ.) రెడి చిల్లరధర రు. 265-0-0

కొంకాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు	రు.	29-8-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా		29-8-9
రాజా బ్రాండ్	రు.	28-4-9

పంచదార

ఫారోస్	(224 పౌ)	84-0-9
స్పానిష్	(133 పౌ)	50-0-9

బొంబాయిమార్కెట్

బొంబాయి, జూలై 1: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్ మూయబడి వున్నవి.

కలకత్తా మార్కెట్ ధరలు: 151-13-0 85-6-0; 57-8-0.